# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 283, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శుక్రవారం - 27- డిసెంబర్ - 2024

## ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్‌ను పంపించేందుకు ఆప్ ప్రయత్నాలు..!

రాహుల్ నాయకత్వంలో బీజేపీని ఎదుర్కోవడం కష్టమే




'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి'

కూటమి నుంచి కాంగ్రెస్‌ను బయటకు పంపించేలా ఇతర పార్టీలను ఒప్పించేందుకు ఆప్ ప్రయత్నాలు

## టీడీపీ, జనసేనలు కేంద్రానికి గులాంగిరి చేస్తున్నాయి

వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను కేంద్రం ఆదుకోవడం లేదన్న షర్మిల



మిట్టల్ స్టీల్ గురించి చంద్రబాబు చర్చిస్తున్నారని విమర్శ

వైజాగ్ స్టీల్ ను సెయిల్ లో విలీనం చేయాలని డిమాండ్

అమరావతి,: కేంద్ర ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. 243 మంది పని చేసే కర్ణాటక మిగతా 2లో..

## బీఆర్ఎస్‌కు విరాళాల వెల్లువ.. అగ్రస్థానంలో బీజేపీ




ఢిల్లీ : గడిచిన ఎన్నికల్లో స్థానిక పార్టీల్లో బీఆర్ఎస్‌కు ఊహించని విధంగా విరాళాలు అందాయి. విరాళాలు పొందే విషయంలో జాతీయ పార్టీల్లో బీజేపీ అగ్రస్థానంలో ఉండగా..రెండో స్థానంలో కాంగ్రెస్ ఉంది. రాజకీయ పార్టీలకు అందిన విరాళాలకు సంబంధించిన సమాచారాన్ని ఎన్నికల సంఘం తన వెబ్‌సైట్‌లో ఉంచింది. రాజకీయ పార్టీలకు

## ఆరు గ్యారెంటీలను అటకెక్కించి.. ఎమర్జెన్సీని ఏడో గ్యారెంటీగా అమలుచేస్తున్న ముఖ్యమంత్రి



అక్రమంగా అరెస్టుచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్ ను వెంటనే విడుదల చేయాలి

బీఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్తకాదు, అరెస్టులు అంత కన్నా కాదు..

హైదరాబాద్: బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పనిచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్టుచేయడం దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో దళిత, బహుజన వర్గాలకు మిగతా 2లో..

# తగిన బందోబస్తు ఉంటేనే సినిమా ఈవెంట్లకు అనుమతి ఇస్తాం

- బౌన్సర్ల విషయంలో కఠినంగా ఉంటానని హెచ్చరిక
- అభిమానులను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనని వ్యాఖ్య
- డ్రగ్స్ కు వ్యతిరేకంగా సినిమా హీరోలు, హీరోయిన్లు ప్రచార కార్యక్రమాల్లో కచ్చితంగా పాల్గొనాలి.
- గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు వ్యతిరేకంగా ప్రచారాన్ని నిర్వహించాలి.
- కులగణన సర్వే ప్రచార కార్యక్రమానికి సినీ తారలు సహకరించాలి.
- బెనిఫిట్ షోలు, టికెట్ల రేట్ల పెంపు ఉండకపోవచ్చు.



తెలంగాణ : సీఎం రేవంత్ రెడ్డితో సినీ ప్రముఖుల భేటీ ముగిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సినీ బృందం ఆయనతో పలు కీలకాంశాలు చర్చించారు. ఈ సమావేశం రెండు గంటలకు పైగా జరిగింది. తెలంగాణలో చిత్ర పరిశ్రమ అభివృద్ధితో పాటు, పరిశ్రమఎదుర్కొంటోన్న సమస్యల గురించి సీఎం దృష్టికి సినీ పెద్దలు తీసుకెళ్లారు. ఈ క్రమంలో పలు అంశాల పై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో టాలీవుడ్‌కు తమ ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మిగతా 2లో..

## సంక్రాంతి నుంచి రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ



అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు

సంక్రాంతి నుంచి కొత్త దరఖాస్తుల స్వీకరణ

ప్రజాపాలన దరఖాస్తులతో పాటు కొత్త దరఖాస్తులు

హైదరాబాద్: పేద ప్రజల ఆహార భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్‌కార్డుల ద్వారా రాయితీపై బియ్యం, ఇతర వస్తువులు అందిస్తున్నాయి. గత ప్రభుత్వం రేషన్‌కార్డుల జారీపై దృష్టి సారించకపోవడంతో దరఖాస్తుదారులు ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్నారు.

ఆరేళ్లుగా కార్డుల జారీ నిలిపివేత

నగర,శివార్లలోఆరేళ్లుగా పౌరసరఫరాల శాఖ అధికారులు రేషన్ కార్డుల జారీ ప్రక్రియను నిలిపివేశారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు వేలల్లో ఉన్నారు. కార్డుల్లో మార్పు చేర్పులకు దరఖాస్తు చేసుకున్న వారు కూడా అధిక సంఖ్యలో ఉన్నారు. 2018లో కేవలం ఒకసారి మాత్రమే కొన్ని కార్డులను జారీచేసి పలు కారణాలతో నిలిపివేశారు.

## అల్పపీడనం ఎఫెక్ట్.. ఏపీ వ్యాప్తంగా భారీ వర్షాలు



కోస్తా తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు

రాష్ట్ర వ్యాప్తంగా మోస్తరు వర్షాలు కురవనున్నాయి

నెల్లూరు జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ముందని వాతావరణ శాఖ వెల్లడి

విశాఖపట్నం: తీవ్ర అల్పపీడనం అల్పపీడనంగా బలహీనపడిందని వాతావరణ శాఖ వెల్లడించింది. అల్పపీడనం మరింత బలహీన పడి ఉపరితల ఆవర్తనం కొనసాగుతుంది. కోస్తా తీరం వెంబడి మిగతా 2లో..

## పూర్తి పరిష్కారానికి 'సోఫా' చేరాల్సిందే..!




- సీఎం రేవంత్‌తో సినీ ప్రముఖుల భేటీ వేళ అంబటి రాంబాబు ఆసక్తికర ట్వీట్
- 'సోఫా' పంపితేనే సినీ ఇండస్ట్రీ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందంటూ వ్యాఖ్య
- 'పుష్ప వివాదానికి.. పుష్పరాజ్ తరహాలోనే పరిష్కారమా..

అమరావతి,: సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ సినీ ప్రముఖులు భేటీ అయిన విషయం తెలిసిందే. ఈ భేటీ సమయంలో వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన ఓ ట్వీట్ ఇప్పుడు సంచలనంగా మారింది. 'పూర్తి పరిష్కారానికి 'సోఫా' చేరాల్సిందే..!' అంటూ ఆయన పెట్టిన పోస్టు వైరల్ అవుతోంది. పుష్ప-2 మూవీలో 'సోఫా' సీన్లు ఉంటాయన్న విషయం తెలిసిందే.

# పులివెందులలో వైఎస్ జగన్ ప్రజాదర్బార్.. వినతులు స్వీకరణ

మాజీ సీఎం వైఎస్ జగన్ మూడో రోజు పులివెందుల పర్యటన

క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్

వైఎస్సార్సీపీ శ్రేణులకు వైఎస్ జగన్ భరోసా

ప్రజాదర్బార్‌లో కలిసిన వారి యోగక్షేమాలు తెలుసుకున్న జగన్



వైఎస్సార్: పులివెందులలోని భాకరాపురం క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో మమేకమయ్యారు. వారి బాధలు, కష్టాలు, సమస్యలు వింటూ నేనున్నాను అంటూ భరోసాతో పాటు ధైర్యాన్ని కల్పించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి, యోగక్షేమాలు తెలుసుకుని, వారి సమస్యలు ఓపిగ్గా విని, వారికి భరోసా కల్పించారు. మిగతా 2లో..

# మోడీతో బాబు.. కొత్త బడ్జెట్ లో భారీ సాయం

- ఎంతో అనుభవం ఉన్న తనకే ఏపీ ఆర్థిక పరిస్థితి ఏమిటో అసలు అర్థం కావడం లేదు
- అమరావతి రాజధానితో పాటు పోలవరం ప్రాజెక్ట్ కి 2025-2026 కేంద్ర బడ్జెట్ లో ప్రాధాన్యత ఇవ్వాలి
- వైసీపీ ప్రభుత్వం అయిదేళ్ళ పాలన విధ్వంశంగా సాగింది
- ఏపీని ఆదుకోవాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి విజ్ఞప్తి




అమరావతి,: కరెక్టుగా ఆరు నెలల కాలం గడచింది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి. ఏపీ అన్ని విధాలుగా ఇబ్బందులలో ఉంది. కరెక్టుగా ఆరు నెలల కాలం గడచింది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి. ఇక ఢిల్లీ వెళ్ళేముందు ఏపీలో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ఎంతో అనుభవం ఉన్న తనకే ఏపీ ఆర్థిక పరిస్థితి ఏమిటో అసలు అర్థం కావడం లేదు అని సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వం అయిదేళ్ళ పాలన విధ్వంశంగా సాగింది. దానిని భర్తీ చేసేందుకు గాడిన పెట్టేందుకు ఎంత ప్రయత్నం చేస్తున్నా ఇక్కా ఏదీ గాడిన పడడం లేదు అని కూడా అన్నారు. ఏపీలో ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నాయని ఆయన చెప్పారు. ఇక రెండు రోజుల పాటు ఢిల్లీ పర్యటన చేసిన చంద్రబాబు ప్రధానంగా ఏపీని ఆదుకోవాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి విజ్ఞప్తి చేశారు. ఏపీలో కీలక ప్రాజెక్టులు

## శ్రీవారి భక్తులకు అలర్ట్ .. జనవరి 9న వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ



- తిరుమలలో జనవరి 10 నుంచి పది రోజుల పాటు శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాలు
- శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్యులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఈవో వెల్లడి
- 9వ తేదీ ఉదయం నుంచి 91 కౌంటర్ల ద్వారా లక్షా 20 వేల టోకెన్లు జారీ చేయనున్నామన్న ఈవో మిగతా 2లో..

# సూపర్ సిక్స్ కాదు.. సూపర్ మోసం




తిరుపతి: సంపద సృష్టిస్తా అన్న చంద్రబాబు నేడు అప్పులపై అప్పులు చేస్తున్నారని ఎద్దేవా చేశారు మాజీ మంత్రి ఆర్కే రోజా. చంద్రబాబు ప్రభుత్వం యువత, మహిళ, విద్యార్థులను మోసం చేసిందని మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలలకే ప్రజలకు నరకం చూపిస్తున్నారని కామెంట్స్ చేశారు. నగరిలో వైఎస్సార్‌సీపీ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి రోజా, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, ఎంపీ గురుమూర్తి, మాజీ ఎంపీ రెడ్డప్ప, సహా పలువురు పార్టీ నేతలు, కార్తకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరినియోజకవర్గంలో మిగతా 2లో..

## ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్‌ను పంపించేందుకు ఆప్ ప్రయత్నాలు..!

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ,:** ప్రతిపక్ష ఇండియా కూటమిలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ముఖ్యంగా కూటమి భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆప్ మధ్య వైరం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీపై కాంగ్రెస్ ఆరోపణలతో ఈ వైరం మరింత ముదురుతోంది. తాజాగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలిసింది.అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు అమలు చేస్తామని కేజ్రీవాల్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ హస్తం పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు ఆప్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు కూటమి నుంచి కాంగ్రెస్‌ను బయటకు పంపించేలా ఇతర పార్టీలను ఒప్పించేందుకు ఆప్ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. రాహుల్ నాయకత్వంలో బీజేపీని ఎదుర్కోవడం కష్టమేనని, కాంగ్రెస్‌ను నమ్ముకుంటే తామూ మునగడం ఖాయమని ఆయా పార్టీల నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యామ్నాయంగా బెంగాల్ సీఎం మమతా బెనర్జీ నాయకత్వానికి జై కొడుతున్నారు. ఇప్పటికే సమాజ్‌వాదీ, ఎన్సీపీ (శరద్‌చంద్ర పవార్), శివసేన (యూబీటీ) సహా పలు మిత్రపక్ష పార్టీలు దీదీకి మద్దతు తెలిపిన విషయం తెలిసిందే.

## టీడీపీ, జనసేనలు కేంద్రానికి గులాంగిరి చేస్తున్నాయి

మొదటి పేజీ తరువాయి

**అమరావతి,:** కేంద్ర ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. 243 మంది పని చేసే కర్ణాటక స్టీల్ ప్లాంట్ కు పెద్ద మొత్తంలో నిధులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి... 26 వేల మంది పని చేసే వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ఆదుకోవడానికి మాత్రం మనసు రావడం లేదని దుయ్యబట్టారు. ఇద్దరు ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్న జేడీఎస్ రూ. 15 వేల కోట్ల నిధులు రాబట్టిందని... కేంద్రంలోని ఎన్డీయేకు ఊపిరి పోసిన టీడీపీ, జనసేన పార్టీలు మాత్రం కేంద్రానికి గులాంగిరి చేస్తున్నాయని విమర్శించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ఆదుకోవాలని కోరుతూ 1,400 రోజులుగా కార్మికులు ఉద్యమాలు చేస్తుంటే సీఎం చంద్రబాబు మాత్రం ప్రధానితో మిట్టల్ స్టీల్ గురించి చర్చిస్తున్నారని షర్మిల విమర్శించారు. మిట్టల్ పెట్టబోయే ప్లాంట్ కు ఇనుప ఖనిజం కొరత లేకుండా చూడాలని కోరుతున్నారని... ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను సెయిల్లో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని చెప్పారు. స్టీల్ ప్లాంట్ కు న్యాయం జరగకపోతే ఎన్డీయే నుంచి టీడీపీ, జనసేన బయటకు రావాలని డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్‌కు విరాళాల వెల్లువ.. అగ్రస్థానంలో బీజేపీ

మొదటి పేజీ తరువాయి

రాజకీయ పార్టీలకు అందిన విరాళాలకు సంబంధించిన సమాచారాన్ని ఎన్నికల సంఘం తన వెబ్‌సైట్‌లో ఉంచింది. రాజకీయ పార్టీలకు ఏయే సంస్థలు ఎంతెంత విరాళం ఇచ్చాయి? అందులో వివరించింది. ఈసీ నివేదిక ప్రకారం.. 2023-24లో దాతలు బీజేపీకి రూ. 20,000 అంత కంటే ఎక్కువ మొత్తం దాదాపు రూ.2,244 కోట్లను విరాళంగా ఇచ్చారు. ఈ మొత్తం 2022-23లో అందుకున్న మొత్తం కంటే మూడు రెట్లు ఎక్కువ. బీఆర్ఎస్ రూ.580 కోట్లతో రెండవ స్థానంలో, కాంగ్రెస్ రూ.289 కోట్లతో మూడో స్థానంలో ఉంది. కాంగ్రెస్‌కు అంతకుముందు సంవత్సరం రూ.20,000 అంతకంటే ఎక్కువ విరాళాల రూపంలో రూ.79.9 కోట్లు వచ్చాయి. ఈ మొత్తం కాంగ్రెస్ కంటే బీజేపీకి అందిన విరాళాలు 776.82 శాతం ఎక్కువ. ట్రస్ట్ లు బీజేపీ, కాంగ్రెస్ రెండింటికీ అత్యధిక విరాళాలు అందించాయని భారత ఎన్నికల సంఘం డేటా చెబుతోంది. అందులో బీజేపీ రూ.723 కోట్లు, కాంగ్రెస్ రూ. 156 కోట్లు ప్రూడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ విరాళంగా వచ్చాయి. ఇతర పార్టీలలో, ఆమ్ ఆద్మీ 2023-24లో రూ. 11.1 కోట్ల విలువైన విరాళాలు పొందింది. అంతకు ముందు ఏడాది ఆప్ రూ.37.1 కోట్లు అందుకుంది. 2023-24లో సీపీఎం విరాళాలు రూ. 6.1 కోట్ల నుండి రూ. 7.6 కోట్లను పొందింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసిన తర్వాత వివిధ రాజకీయ పార్టీలు స్వీకరించిన విరాళాలను ఎన్నికల సంఘం ప్రకటిస్తోంది. ఇందులో భాగంగా తాజాగా ఈసీ ఆయా రాజకీయ పార్టీలకు అందిన విరాళాల్ని వెల్లడించింది.

## ఆరు గ్యారెంటీలను అటకెక్కించి.. ఎమర్జెన్సీని ఏడో గ్యారెంటీగా అమలుచేస్తున్న ముఖ్యమంత్రి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పనిచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్టుచేయడం దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో దళిత, బహుజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ తరఫున ప్రశ్నిస్తున్నందుకే ఎర్రోళ్లపై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని చూస్తున్నారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా తెల్లవారుజామున ఎర్రోళ్ల ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీలను అటకెక్కించి, ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీని ముఖ్యమంత్రి అమలుచేస్తున్నారు. ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను తట్టుకోలేక.. నిర్బంధం, అణచివేతతో బీఆర్ఎస్ గొంతునొక్కే విఫల యత్నం చేస్తున్నారు. రోజురోజుకూ పెరిగిపోతున్న నేరాల నియంత్రణలో పూర్తిగా చేతిలెత్తేసి, ప్రధాన ప్రతిపక్షాన్ని ఎలా నియంత్రించాలనే దానిపైనే సర్వశక్తులు ఒడ్డుతున్నారు. అక్రమంగా అరెస్టుచేసిన ఎర్రోళ్ళ శ్రీనివాస్ ను వెంటనే విడుదల చేయాలి. తప్పుడు కేసులతో రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టాలని చూసే విష సంస్కృతికి చరమగీతం పాడాలి. బీఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్తకాదు, అరెస్టులు అంత కన్నా కాదు.. ఆత్మగౌరవ పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో ఇలాంటి బెదిరింపు చర్యలకు భయపడే వారెవరూ లేరంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## అల్పపీడనం ఎఫెక్ట్.. ఏపీ వ్యాప్తంగా భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి

విశాఖపట్నం: తీవ్ర అల్పపీడనం అల్పపీడనంగా బలహీనపడిందని వాతావరణ శాఖ వెల్లడించింది. అల్పపీడనం మరింత బలహీన పడి ఉపరితల ఆవర్తనం కొనసాగుతుంది. కోస్తా తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా మోస్తరు వర్షాలు కురవనున్నాయని.. నెల్లూరు జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ముందని వాతావరణ శాఖ వెల్లడించింది. గంటకు 65 కిమీ వేగంతో గాలులు వీస్తాయని.. ఏపీలో అన్ని పోర్టులకు మూడో నంబర్ ప్రమాద హెచ్చరికను జారీ చేసిన వాతావరణ శాఖ.. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని తెలిపింది. ఇక, తెలంగాణపై కూడా అల్పపీడన ప్రభావం చూపుతోంది. హైదరాబాద్‌లో పలు చోట్ల చిరుజల్లులు పడుతున్నాయి. రాబోయే నాలుగు రోజులు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ క్రమంలో 2,3 డిగ్రీలు అధికంగా నమోదు అయ్యే అవకాశం ఉన్నట్టు స్పష్టం చేసింది. తూర్పు, ఆగ్నేయ దిశ నుంచి తెలంగాణా వైపు శీతలు గాలులు వీస్తున్నాయని ఐఎండీ పేర్కొంది. దీంతో, చలి తీవ్రత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## పూర్తి పరిష్కారానికి 'సోఫా' చేరాల్సిందే..!

మొదటి పేజీ తరువాయి

'పూర్తి పరిష్కారానికి 'సోఫా' చేరాల్సిందే..!' అంటూ ఆయన పెట్టిన పోస్టు వైరల్ అవుతోంది. పుష్ప-2 మూవీలో 'సోఫా' సీన్లు ఉంటాయన్న విషయం తెలిసిందే. తనకు వ్యతిరేకంగా ఉన్న వాళ్లను కొనేందుకు, అనుకూలంగా పనిచేసేవాళ్లకు పుష్పరాజ్ 'సోఫా' పంపిస్తుంటారు. అందులో పెద్ద మొత్తంలో డబ్బు ఉంచి లంచంగా ఇస్తుంటారు. ఇదే అంశాన్ని అంబటి రాంబాబు ప్రస్తావిస్తూ.. 'సోఫా' పంపితేనే సినీ ఇండస్ట్రీ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందంటూ వ్యాఖ్యానించారు. ఈ ట్వీట్ చూసిన నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. 'పుష్ప వివాదానికి.. పుష్పరాజ్ తరహాలోనే పరిష్కారమా..?' అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. సంధ్యా థియేటర్ ఘటన, అల్లు అర్జున్ అరెస్టుతో కాంగ్రెస్ ప్రభుత్వానికి, టాలీవుడ్‌కు మధ్య దూరంపెరిగింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ సినీ ప్రముఖులు భేటీ అయ్యారు. ఉదయం 10 గంటలకు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎంని కలిశారు. ఈ భేటీలో టికెట్ ధరల పెంపు, బెనిఫిట్ షోలు, అల్లు అర్జున్ అరెస్టు వంటి అంశాలు చర్చించారు. భేటీ సందర్భంగా చిత్ర పరిశ్రమకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న మంచి కార్యక్రమాలకు సినీ పరిశ్రమ సహకరించాలని, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా, మాదక ద్రవ్యాల నిర్మూలనకు సహాయం అందించాలంటూ సినీ ప్రముఖుల ముందు పలు ప్రతిపాదనలు ఉంచారు. ఇక ఈ భేటీలో బెనిఫిట్ షోలు, టికెట్ రేట్ల పెంపుపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో చేసిన ప్రకటనకే కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా.. ప్రతి సినిమా ప్రదర్శనకు ముందు డగ్స్‌కు వ్యతిరేకంగా యాడ్ ప్లేచేయాలన్నారు. సీఎంతో భేటీకి అల్లు అరవింద్, బోయపాటి శ్రీను, సాయి రాజేశ్, సి కల్యాణ్, దామోదర ప్రసాద్, నాగవంశీ, కిరణ్ అబ్బవరం, యూవీ క్రియేషన్స్ అధినేత, రాఘవేంద్ర రావు, త్రివిక్రమ్, హరీశ్ శంకర్, శివబాలాజీ, నాగార్జున, వెంకటేశ్, మురళీ మోహన్, శ్యాం ప్రసాద్ రెడ్డి, ఎంఎస్ రెడ్డి, డైరెక్టర్ శంకర్, మైత్రీ మూవీస్ అధినేత యలమంచిలి రవి, దగ్గుబాటి సురేశ్, ప్రొడ్యూసర్ సుధాకర్ రెడ్డి, గోపీ ఆచంట, వంశీ పైడిపల్లి తదితరులు హాజరయ్యారు. ఇక ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రాజనరసింహ పాల్గొన్నారు.

# తగిన బందోబస్తు ఉంటేనే సినిమా ఈవెంట్లకు అనుమతి ఇస్తా

మొదటి పేజీ తరువాయి



ఈ క్రమంలో పలు అంశాలపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో టాలీవుడ్‌కు తమ ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. తొక్కిసలాటలో ఒక మహిళ చనిపోవడంతోనే ఆ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నామని సీఎం అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో సీరియస్‌గా ఉంటామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో శాంతిభద్రతల విషయంలో రాజీ లేదన్నారు. ఇక నుంచి బౌన్సర్లపై సీరియస్‌గా ఉంటామని తెలిపారు. అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనన్నారు. ప్రభుత్వం ఇండస్ట్రీతో ఉంటుందనే భరోసానిచ్చారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్సిబిలిటీతో ఉండాలని కోరారు. డ్రగ్స్ క్యాంపెయిన్, మహిళా భద్రత క్యాంపెయిన్‌లో చొరవ చూపాలని కోరారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంను ప్రమోట్ చేయాలని, ఇన్వెస్ట్‌మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలని సూచించారు. ఇకపై బెనిఫిట్ షోలు ఉండవని ఇండస్ట్రీ పెద్దలకు తేల్చి చెప్పారు. అసెంబ్లీలో చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నామని రేవంత్ తెలిపారు. ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్లనే.. తమ ప్రభుత్వం ఆ ఘటనను సీరియస్‌గా తీసుకుందని మరోసారి స్పష్టం చేశారు. సంధ్య థియేటర్ ఘటనపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం హీరో నాగార్జున మాట్లాడుతూ యూనివర్సల్ లెవెల్‌లో స్టూడియో సెటప్ హైదరబాద్‌లో కూడా ఉండాలని అన్నారు. ప్రభుత్వం కేపిటల్ ఇన్సెంటివ్‌లు ఇస్తేనే అందుకు సాధ్యం అవుతుందని తెలిపారు. తెలుగు సినీ పరిశ్రమ గ్లోబల్ స్థాయికి ఎదుగుతుందని, ఇందులో ప్రభుత్వాల సాయం కూడా అవసరం ఉందని అన్నారు. హైదరాబాద్ వరల్డ్ సినిమాకు రాజధానిగా ఎదగాలనేది మా కోరిక అని సీఎంతో చెప్పారు. అనంతరం ప్రముఖ దర్శకులు రాఘవేంద్రరావు మాట్లాడుతూ ఇప్పటివరకు అందరు ముఖ్యమంత్రులు తెలుగు ఇండస్ట్రీని బాగానే చూసుకున్నారని, ఈ ప్రభుత్వం కూడా మమ్మల్ని బాగా చూసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దిల్ రాజును ఎఫ్‌డిసి చైర్మన్‌గా నియమించడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. తెలంగాణలో అద్భుతమైన టూరిస్ట్ స్పాట్‌లు ఉన్నాయని తెలిపారు. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు చిల్డ్రన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ హైదరాబాద్‌లోనే చేశారని, ఇప్పుడు కూడా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను హైదరాబాద్‌లోనే నిర్వహించాలని కోరుతున్నామన్నారు. ప్రముఖ సినీనటుడు మురళీమోహన్ మాట్లాడుతూ ఎలక్షన్స్ ఫలితాల మాదిరే సినిమా రిలీజ్ నాడు వాతావరణం ఉంటుందన్నారు. సంధ్య థియేటర్ ఘటన తమను కూడా బాధించిందన్నారు. సినిమా రిలీజ్ సమయంలో ఉండే కాంపిటీషన్ వల్లే ప్రమోషన్ కీలకంగా మారిందన్నారు. ప్రస్తుతం తెలుగు చిత్రాలు ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుండటం వల్ల ప్రమోషన్‌ను విస్తృతంగా చేస్తున్నామన్నారు. అనంతరం నిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబు మాట్లాడుతూ . ప్రభుత్వ నిర్ణయాలపై తమకు పూర్తి నమ్మకం ఉందని అన్నారు. హైదరాబాద్‌ను ఇంటర్నేషనల్ ఫిల్మ్ డెస్టినేషన్ చేయాలనేది తమ కోరిక అంటూ ఆయన సీఎంతో పంచుకున్నారు. ప్రభుత్వ సాయంతోనే ఆ రోజుల్లో చెన్నై నుంచి ఇండస్ట్రీ హైదరాబాద్‌కి వచ్చిందని గుర్తు చేశారు. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్ కేరాఫ్‌గా ఉండాలని అన్నారు. ఇదే సమయంలో త్రివిక్రమ్ మాట్లాడుతూ.. మర్రిచెన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్‌కి వచ్చిందని తెలిపారు.

# సంక్రాంతి నుంచి రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ

మొదటి పేజీ తరువాయి



కార్డుల్లో మార్పు చేర్పులకు దరఖాస్తు చేసుకున్న వారు కూడా అధిక సంఖ్యలో ఉన్నారు. 2018లో కేవలం ఒకసారి మాత్రమే కొన్ని కార్డులను జారీచేసి పలు కారణాలతో నిలిపివేశారు. పదేళ్లుగా కొత్తగా పెళ్లిళ్లు చేసుకున్న వారు, కార్డుల్లో పిల్లల పేర్లు నమోదు చేయాల్సిన వారంతా మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్నారు.

లబ్ధిదారుల్లో అయోమయం

రేషన్ కార్డుల జారీ కాకపోవడంతో రేషన్‌కార్డుతో పాటు వచ్చే ఆరోగ్యశ్రీ సేవలను పొందలేకపోతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డులను ముడిపెట్టడంతో కార్డులు లేని వారిలో అయోమయం నెలకొంది. ఇళ్ల మంజూరు, పెన్షన్లు, ఇతర ప్రభుత్వ పథకాలకు రేషన్‌కార్డులను ప్రామాణికంగా తీసుకోవడంతో కార్డులు లేని వారు ఇబ్బందులు పడుతున్నారు.

ప్రభుత్వ ప్రకటనతో హర్షం

కొత్తగా వివాహాలు చేసుకున్న వారికి అర్హత ఉన్నా.. రేషన్‌కార్డులు లేకపోవడంతో ఆహార భద్రతా పథకంతో పాటు పలు పథకాలకు దూరమవుతున్నారు. తాజాగా ప్రభుత్వ ప్రకటనతో దరఖాస్తుదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో ప్రస్తుతం 10,82,348 రేషన్ కార్డులు ఉండగా, 35,40,883 మంది లబ్ధిదారులుగా ఉన్నారు. ఇందులో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 5,32,938 రేషన్‌కార్డులు ఉండగా.. 17,18,351 మంది లబ్ధిదారులు ఉన్నారు. ఏళ్లుగా రేషన్ కార్డులు అందకపోవడంతో కొంతమంది అర్హులు ప్రభుత్వ పథకాలకు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొంది.

ప్రజాపాలనలో..

ప్రజాపాలన కార్యక్రమంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించింది. నగర శివారు 3.89 లక్షల దరఖాస్తులు పౌరసరఫరాలశాఖ అధికారులకు చేరాయి. తాజాగా సంక్రాంతి నుంచి కొత్త కార్డులను జారీ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో మరోసారి స్వీకరించే అవకాశాలున్నాయి. ఈ ప్రక్రియ కోసం అవసరమైన మార్గదర్శకాలు జనవరి మొదటి వారానికి కొలిక్కి రానున్నాయి.

ఆదేశాలు రాగానే....

ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే కొత్తరేషన్ కార్డుల జారీకి అనుగుణంగా చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికార వర్గాలు ప్రకటించాయి. ప్రభుత్వ నిర్ణయం మేరకు ముందుకు సాగుతామని అధికారులు చెబుతున్నారు.

రేషన్‌కార్డులు ప్రామాణికం

ఉచిత బియ్యంతో పాటు ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసి, ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. సంక్రాంతి నుంచి కొత్త రేషన్‌కార్డులను జారీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో వాటి కోసం.. దరఖాస్తు చేసుకున్న వారిలో ఆశలు చిగురిస్తున్నాయి.

# పులివెందులలో వైఎస్ జగన్ ప్రజాదర్బార్..

మొదటి పేజీ తరువాయి



వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి, యోగక్షేమాలు తెలుసుకుని, వారి సమస్యలు ఓపిగ్గా విని, వారికి భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం చాలా దారుణంగా వ్యవహరిస్తోందని, అరాచక పాలన సాగిస్తోందని, అకారణంగా దాడులు చేస్తున్నారని పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు వైఎస్ జగన్ వద్ద వాపోయారు. దీనికి ఆయన స్పందిస్తూ.. ఎవరూ అధైర్యపడొద్దని, మంచి రోజులు వస్తాయని, సమస్యలు శాశ్వతం కాదంటూ భరోసా కల్పించారు. త్వరలోనే మన ప్రభుత్వం మళ్లీ వస్తుందని, అప్పుడు అందరికీ మంచి జరుగుతుందని చెప్పారు. టీడీపీ అరాచకాలను పార్టీ శ్రేణులు ధైర్యంగా ఎదుర్కోవాలని ఆయన సూచించారు. కష్టాలు ఎల్లకాలం ఉండవని, ప్రతి ఒక్కరూ పోరాట పంథాను ఎంచుకుని ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఇటీవల హింసాత్మక రాజకీయాలకు పాల్పడుతున్న కూటమి నేతల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పులివెందులలోని క్యాంపు కార్యాలయం కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలతో కిక్కిరిసిపోయింది. కష్టకాలంలో పార్టీ కార్యకర్తలకు నేతలు అండగా నిలబడాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు శ్రీ వైయస్ జగన్ సూచించారు.

ఆపన్నులకు అండగా

వివిధ సమస్యలతో బాధపడుతున్న పలువురు వైఎస్ జగన్ వద్ద వారి సమస్యలు విన్నవించుకున్నారు. వారి సమస్యలను ఆలకించిన ఆయన వారికి అన్నలా అండగా ఉంటానని ధైర్యాన్నిచ్చారు. స్వయంగా పరిష్కరించగల వాటికి తక్షణమే స్పందించారు. వారి సమస్య పరిష్కారానికి ఏమి చెయ్యాలో పక్కనే ఉన్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి సూచించారు. ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి మేలు ఒకటి కూడా జరగలేదని వచ్చిన వారంతా తమ గోడు వెళ్ళబోసుకున్నారు. అన్ని వర్గాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చిన వైఎస్ జగన్, వారి పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ప్రజల నడ్డి విరుస్తున్న విద్యుత్ ఛార్జీలపై ప్రజల పక్షాన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని, రేపు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చిందని ఆయన అన్నారు.

## సూపర్ సిక్స్ కాదు.. సూపర్ మోసం

మొదటి పేజీ తరువాయి



ఈ సమావేశంలో మాజీ మంత్రి రోజా, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, ఎంపీ గురుమూర్తి, మాజీ ఎంపీ రెడ్డప్ప, సహా పలువురు పార్టీ నేతలు, కార్తకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరి నియోజకవర్గంలో భవిష్యత్తు కార్యచరణపై సమావేశంలో చర్చించారు. అనంతరం, నేతలు మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి ఆర్కే రోజా మాట్లాడుతూ..'మా గురువు కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన నగరి మరింత నూతన ఉత్తేజం కలిగిస్తుంది. కూటమి నేతల తప్పుడు ప్రచారం వల్ల వైఎస్సార్‌సీపీ ఓడిపోయింది. ఎన్నికల ముందు అరచేతిలో వైకుంఠం చూపారు. ఆరు నెలలకే నరకం చూపిస్తున్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ ఓడిపోయినందుకు ప్రజలు బాధపడుతున్నారు. వైఎస్ జగన్ ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చారు. వైఎస్ జగన్ హయాంలో ప్రజలకు అన్ని పథకాలు అందాయి. సంపద సృష్టిస్తా అన్న చంద్రబాబు నేడు అప్పులపై అప్పులు చేస్తున్నారు. ప్రజలు వైఎస్సార్‌సీపీ కావాలని నేడు బలంగా కోరుకుంటున్నారు. చంద్రబాబు ప్రభుత్వం యువత, మహిళ, విద్యార్థులను మోసం చేసింది. పచ్చ బట్టలేసుకుని ఎన్నికల ముందు ఊదరగొట్టారు. నేడు నరకం చూపిస్తుంది కూటమి ప్రభుత్వం. వైఎస్ జగన్ నాడు-నేడు ద్వారా స్కూల్స్ అద్భుతంగా మార్చారు. కానీ కూటమి ప్రభుత్వం వైన్ షాపులను అభివృద్ధి చేసింది. రాష్ట్రాన్ని మద్యంధ్రప్రదేశ్‌గా చేసింది. వైఎస్ జగన్‌ను ఓడించాలని ఉద్యోగులు కంకణం కట్టుకున్నారు. నేడు ఎందుకు చంద్రబాబును గెలిపించామా? అంటు బాధపడుతున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడిగా భూమన కరుణాకర్ రెడ్డి అందరికి అండగా ఉన్నారు. నియోజకవర్గంలో నేను, జిల్లాలో కరుణాకర్ రెడ్డి, రాష్ట్రంలో వైఎస్ జగన్ మనకు అండగా ఉన్నారు. కూటమి ప్రభుత్వం భయభ్రాంతులకు భయపడకండి.. రాబోయేది మన ప్రభుత్వమే. ఇప్పుడు ఎవరైతే ఇబ్బందులు పెట్టారో.. వారికి వడ్డీతో సహా తిరిగి ఇచ్చేస్తాం. విద్యుత్ బిల్లుపై రేపు నిరసన ఉంటుంది. జనవరిలో విద్యార్థులకు అండగా పోరాడాలి. పచ్చ చానల్స్ అబద్ధాలు చెప్పడం తప్ప ఇంకొకటి ఉండదు. ప్రజల సమస్యలు, మహిళల సమస్యలు అందరికీ తెలియజేయాలన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్ నాయకత్వం, పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి నేడు మొదటి సర్వసభ్య సమావేశం ఇది. రోజా నగరికి రాజా లాంటి వ్యక్తి. రోజా కొమ్మకే కాదు, పువ్వులు కూడా ముళ్లు ఉంటాయి. రాష్ట్రంలో ప్రజాదరణ ఉన్న నాయకురాలు. వైఎస్ జగన్ మనసులో చెల్లిగా స్థిరపడ్డారు రోజా. అత్యధిక మెజారిటీతో రోజాను గెలిపించాల్సిన బాధ్యత మీపై ఉంది. నగరి అభివృద్ధి చేసిన వ్యక్తి రోజా.. అందుకే గెలిపించాలని కోరుతున్నాను. ప్రపంచంలో వైఎస్ జగన్ వంటి వ్యక్తి మరొకరు ఉండరు. ఆయనో గొప్ప వ్యక్తి. ఎవరో పనికిమాలిన వారి కింద పని చేయడం కంటే.. ఉద్యమాల నుండి పుట్టిన వైఎస్సార్‌సీపీలో ఉండటమే ఎంతో మేలు. ఏ ఒక్క కార్యకర్తలో చిన్న భయం ఉన్నా తొలగించుకోండి. కూటమి, తెలుగుదేశం పార్టీకి ఇక మనుగడ లేదు. సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి.. నెరవేర్చని మోసపు ప్రభుత్వం ఇది. కూటమి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెలికిస్తాం అంటూ కామెంట్స్ చేశారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు. కూటమి బెదిరింపులకు బెదిరేది లేదు. వైఎస్ జగన్ కోసం పోరాడే వారికి రాబోయే రోజుల్లో సముచిత స్థానం, ప్రాధాన్యత ఉంటుంది. మనమందరం ఒకరికి ఒకరు తోడుగా ఉండాలి. ఏ ఒక్కరికి కష్టం ఇచ్చినా కరుణాకర్ రెడ్డి, మేము అండగా ఉంటామన్నారు. మాజీ ఎంపీ రెడ్డప్ప మాట్లాడుతూ..'భూమన కరుణాకర్ రెడ్డి విద్యార్థి దశ నుంచే ఉద్యమ నాయకుడు. టీటీడీ చైర్మన్‌గా అనేక ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. వచ్చే ఎన్నికలలో చిత్తూరు ఉమ్మడి జిల్లాలో వైఎస్సార్‌సీపీ క్లీన్ స్వీప్ చేస్తుంది. ప్రజల అందరు పార్టీకి మద్దతుగా ఉన్నారు. ఈవీఎంల స్కామ్ వల్లే కూటమి ప్రభుత్వం వచ్చింది. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు ఈవీఎంల స్కామ్ చేశారు. అందుకే వైఎస్సార్‌సీపీకి ఓటమి ఎదురైంది. నేడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. అప్పుల మీద అప్పులు చేస్తోంది. నగరిలో రోజాను గెలిపించండి. మీకు మేము అండగా ఉంటాం' అని కామెంట్స్ చేశారు.

## మోడీతో బాబు.. కొత్త బడ్జెట్ లో భారీ సాయం

మొదటి పేజీ తరువాయి



ఇక రెండు రోజుల పాటు ఢిల్లీ పర్యటన చేసిన చంద్రబాబు ప్రధానంగా ఏపీని ఆదుకోవాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి విజ్ఞప్తి చేశారు. ఏపీలో కీలక ప్రాజెక్టులు అన్నీ ఆర్థికంగా వెసులుబాటు లేక ముందుకు సాగని పరిస్థితిని ఆయన కూలంకషంగా వివరించారు అని అంటున్నారు. అమరావతి రాజధానితో పాటు పోలవరం ప్రాజెక్ట్ కి 2025-2026 కేంద్ర బడ్జెట్ లో ప్రాధాన్యత ఇవ్వాలని బాబు కోరారు. దండీగా నిధులు ఇచ్చి ఉదారంగా ఆదుకోవాలని ఆయన పేర్కొన్నారు అయితే కేంద్ర ప్రభుత్వం ఈసారి బడ్జెట్ ని ఫిబ్రవరి 1న ప్రవేశపెడుతుంది అని అంటున్నారు. ఈ బడ్జెట్ కి సంబంధించి కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. సరైన టైం లోనే చంద్రబాబు ఢిల్లీకి వెళ్ళారు. తన వెంట కేంద్ర మంత్రులను పార్టీ కీలక నాయకులను ఆయన తీసుకుని వెళ్ళారు. బడ్జెట్ లో ఏ రంగానికి ఎంత ఇవ్వాలన్న దాని మీద ఆయన వివిధ శాఖల మంత్రులతో కలసి కోరారని చెబుతున్నారు మరి కేంద్ర ప్రభుత్వం బాబు విన్నపాలను ఆలకించి తగిన విధంగా ఏపీకి న్యాయం చేస్తుందా అన్నది చర్చగా ఉంది. ఎందుచేతనంటే 2025 అక్టోబర్ లో బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు ఉన్నాయి. అలాగే ఢిల్లీ అసెంబ్లీకి కొత్త ఏడాది ప్రథమార్ధంలో ఎన్నికలు ఉన్నాయి. దాంతో కేంద్రం సహజంగానే ఆయా రాష్ట్రాలకు పెద్ద పీట వేస్తుంది అని అంటున్నారు. అదే సమయంలో ఎన్డీయేలో రెండవ పెద్ద పార్టీగా ఉన్న టీడీపీకి కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందని అంటున్నారు. కానీ ప్రపంచ బ్యాంక్ రుణంగా ఇచ్చే నిధులకు కేంద్రం పూచీకత్తుగా ఉంది. అలాగే పోలవరం ప్రాజెక్ట్ కి సంబంధించి పాత బకాయిలను రిలీజ్ చేసింది. అవసరం అయితే మరిన్ని నిధులను వచ్చే బడ్జెట్ లో కేటాయించవచ్చు. అమరావతికి కొత్తగా కేంద్ర సాయంగా నిధులు ఇస్తుందా అన్నది అయితే చూడాల్సి ఉంది అదే కనుక జరిగితే చంద్రబాబు ఢిల్లీ పర్యటన విజయవంతం అయినట్లే అని అంటున్నారు. ఏపీలో బీజేపీ మంత్రి ప్రభుత్వం లో ఉన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వంలో టీడీపీ మంత్రులు ఉన్నారు. మిత్రులుగా అంతా ఎన్డీయేలో కొనసాగుతున్నారు. దానికి తోడు విభజన హామీలు ఉండనే ఉన్నాయి. అందువల్ల కేంద్రం చొరవ తీసుకుని ఏపీకి ఎక్కువగా నిధులను బడ్జెట్ లో కేటాయించడం అవసరం అని అంటున్నారు. చంద్రబాబు అయితే కేంద్రం మీద ఏ రకమైన రాజకీయ ఒత్తిడులూ పెట్టడం లేదు. ఏపీ అభివృద్ధి కోసమే ఆయన నిధులను అడుగుతున్నారు. మరి కేంద్రం కూడా ఉదారంగా నిధులను ఇచ్చే విషయం ఆలోచించాలని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## శ్రీవారి భక్తులకు అలర్ట్ .. జనవరి 9న వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ

మొదటి పేజీ తరువాయి

**అమరావతి,:** తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాల టోకెన్ల జారీపై టీటీడీ కీలక ప్రకటన చేసింది. జనవరి 10, 11, 12 తేదీలకు .. జనవరి 9న టోకెన్లు జారీ చేయనున్నారు. తదుపరి రోజులకు ముందు రోజు టోకెన్లు జారీ చేస్తామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నారు. వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి తిరుపతి, తిరుమలలో సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్ల జారీకి 91 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జనవరి 9న ఉదయం 5 గంటల నుంచి లక్షా 20 వేల టోకెన్లు విడుదల చేస్తామని తెలిపారు. భక్తులు ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందాలని, టోకెన్లు లేని భక్తులకు ఈ పది రోజుల్లో శ్రీవారి దర్శనం ఉండదని స్పష్టం చేశారు. శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్యులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. కాగా, సర్వదర్శనం టోకెన్లు జారీ కేంద్రాలను బుధవారం ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బారాయుడు పరిశీలించి సమీక్ష జరిపారు.

# ఒరిజినల్ డాక్యుమెంట్లు కనుపడుటలేదు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు టౌన్ రామ్ నగర్ డోర్ నెంబర్ 27/111/936 నందు నివాసం ఉంటున్న దర్శి వెంకట శివ రామారావు తండ్రి సుబ్బారావు (వయసు 54 సంవత్సరాలు) యొక్క 1.25 సెంట్ల భూమి ఒరిజినల్ పత్రాలు కనిపించడం లేదని భూమి యజమాని తెలిపారు. యజమాని తెలిపిన వివరాల ప్రకారం 22 -12- 2011 న గుంటూరు జిల్లా గుంటూరు టౌన్ వాస్తవ్యులు అయిన ఎం శ్రీనివాసరావు తండ్రి సత్య వరప్రసాదరావు వారి వద్ద కొనుగోలు చేసి అమరావతి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో 288/2 సర్వే నంబర్, డాక్యుమెంట్ నెంబర్ 3828/2011 గా రిజిస్టర్ కాబడిన భూమి యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్లు 20- 12- 2024 న ప్రకాశం జిల్లా పామూరు పట్టణంలోని మమ్మీ డాడీ సెంటర్ నందు జెరాక్స్ నిమిత్తం వెళ్ళగా అక్కడ పోయినట్లు (కనపడకుండా) యజమాని తెలిపారు. చుట్టుపక్కల అన్ని షాపులు వద్ద వెతికినను ఎక్కడ కనిపించలేదని అన్నారు. తన భూమి యొక్క ఒరిజినల్ పత్రాలు ఎవరికైనా దొరికితే తనకు సమాచారం ఇవ్వాలని యజమాని తెలిపారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన యారవ



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): సర్వ మానవాళికి శాంతి సందేశాన్ని అందించిన ఏసుక్రీస్తు జన్మదినాన్ని (క్రిస్మస్ పండుగ)పురస్కరించుకుని కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని పడమర కట్టి కింద పల్లి చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి గ్రామస్తులకు క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేసిన టిడిపి యువ నాయకులు కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వ మానవాళికి తన ప్రేమ తత్వంతో వెలుగులు పంచిన కరుణామయుడు ,ప్రేమ మూర్తి క్రీస్తు పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొనడం సంతోషం గా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవను కలిసిన టిడిపి నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): పామూరు మండలం చిలకపాడుకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు బండారు చెన్నయ్య, రాయుడు, ప్రసాద్ లు కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ శ్రీనివాసులను మర్యాదపూర్వకంగా కలిశారు. యారవతో వారు పలు విషయాలను చర్చించారు.

## గడ్డి రమేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన యారవ



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని దొడ్డ వెంకటపల్లి గ్రామానికి చెందిన గడ్డి రమేష్ దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని రమేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు. గడ్డి రమేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో పలువురు గ్రామస్తులు టిడిపి నాయకులు ఉన్నారు.

## జాతర మండి ద్వితీయ వార్షికోత్సవంలో పాల్గొన్న దారపనేని




ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామస్తులు విజయవాడ వెనికేపాడు లోని మధువన్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న అరబికన్ జాతర మండి రెస్టారెంట్ ద్వితీయ వార్షికోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ పాల్గొని కేక్ కట్ చేసి కస్టమర్లకు, రెస్టారెంట్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, మానం మల్లికార్జునరావు అండ్ బ్రదర్స్, చెనికల చిన్న మాల కొండయ్య, విజయవాడ గాంధీభవన్ రోడ్డులో ఉన్న జాతరమండి ప్రోప్రైటర్ పాశం రోశయ్య యాదవ్, మర్రి వెంకటనారాయణ, మర్రి నాగార్జున, నారాయణ, పట్టెబోయిన నరేష్, చెనికల మహేష్, రాజేష్, సతీష్ తదితరులు జాతర మండి రెస్టారెంట్ ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాల్లో పాల్గొన్నారు.



# రాష్ట్ర రాజకీయాల్లో వంగవీటి మోహనరంగా చరిత్ర అజరామం

## దామచర్ల జనార్ధన్ రావు, ఆకుపాటి వెంకటేష్, కొక్కిరాల సంజయ్,బండారు మదన్





ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): రాష్ట్ర రాజకీయాల్లో కాపు సామాజిక వర్గంలో బలమైన నేతగా, రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేయగలిగిన సమర్థత గల వంగవీటి మోహన రంగా చరిత్ర సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గదని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్, కాపు నాయకులు కొక్కిరాల సంజయ్, బండారు మదన్ లు అన్నారు. వంగవీటి మోహనరంగా 36వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రం ఒంగోలులో వంగవీటి విగ్రహానికి పూలమాలలు వేసి వారు ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1985 లో కాంగ్రెస్ పార్టీ తరపున విజయవాడ తూర్పు నుంచి శాసనసభ్యుడుగా ఎన్నికైన వంగవీటి మోహనరంగా విజయవాడ రాజకీయాల్లో , పేద ప్రజల గుండెల్లో మహా నేతగా నిలిచిపోయాడని వారన్నారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా ఆయన వర్ధంతి కార్యక్రమాలు జరగడమే అందుకు ఉదాహరణ అని అన్నారు. ఈ సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లాలోని పలువురు టిడిపి నాయకులు జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కస్తూర్బా విద్యాలయంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన యారవ





ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో బాలికలకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు ఒక్కటే మన తలరాతలు మార్చుతుందని, ఎంతటి ఉన్నత స్థానానికైనా తీసుకెళ్లగలదని ఆయన అన్నారు. మీకు విద్య ను బోధించే గురువుల (ఉపాధ్యాయునులు) సూచనలు, సలహాలు పాటించి రాబోవు పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణులై మీరు చదువుకున్న పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు, మీ గ్రామాలకు మంచి పేరు తేవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎజీబీవీ ప్రిన్సిపల్ కటకం సజన, ఎం శైలజ, నాగవాణి, కేజీబీవీ సిబ్బంది, స్వయంకృషి సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, ఏలీయా, టి సాల్మన్ రాజు, బాలికలు, ఉపాధ్యాయునులు తదితరులు పాల్గొన్నారు.

## బొట్ల గూడూరులో జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం బొట్ల గూడూరు గ్రామంలో పామూరు తాసిల్దార్ బి.వి.రమణారావు అధ్యక్షతన రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యారవ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాల్లో భూతగాదాలు, రెవిన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో సులభంగా పరిష్కారాలు దొరుకుతాయని ఆయన అన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతుల భూ సమస్యలు పరిష్కారం

### అడ్డగూడూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి



అడ్డగూడూర్, (శుభోదయం న్యూస్): ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వచ్చినాక రాష్ట్రములో సామాన్యుల పేదల భూహక్కుల పరిరక్షణే ధ్యేయంగా 2024 అర్వోఆర్' భూభారతి' చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందని అడ్డగూడూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ అసైన్మెంట్ భూములు, సీలింగ్ భూములు, ఇనాం భూములు, సాదాబైనామా లాంటి ఇంకా ఎన్నో భూ సమస్యలు ఈ భూభారతి ద్వారా పరిష్కరించబడతాయన్నారు. గత ప్రభుత్వంలోకొండనాలుక కూ మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్నట్లు ఈ దరిద్రపు ధరణితో ప్రజలు ఎన్నో. ఇబ్బందులు పడ్డారని అన్నారు. ధరణి వళ్ళ సామాన్య పేద ప్రజలకు ఎం ఉపయోగము లే దన్నారు. ఏళ్ళు గడిచిన భూ సమస్యలు పరిష్కారం కాకా సతమతము అయినవారెంతోమంది ఉన్నారన్నారు. భూభా రతి చట్టం ద్వారా సమస్యలకు సత్వర పరి ష్కారం లభిస్తుం దని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని రైతుల కళ్ళల్లో ఆనందం నింపడమే అని యువజన కాంగ్రెస్ అడ్డగూడూర్ మండల అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి అన్నారు ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు.

## మేడిపల్లి మండలంలో సిపిఐ పార్టీ ఘనంగా శతాబ్ది ఉత్సవాలు



మేడిపల్లి, మండలం రిపోర్టర్ - సందీప్ రెడ్డి (శుభోదయం న్యూస్ ): మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరానగర్ కాలనీ చౌరస్తాలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన దండు రమేష్ జరగగా సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ రచ్చ వాసుదేవ్ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ మాట్లాడుతూ అక్టోబర్ సోషలిస్ట్ విప్లవం(రష్యన్) కాంతిరేఖలు ప్రపంచ నలుదిశలకు ప్రసరించినట్లు బ్రిటిష్ వలస పాలనలో మగ్గుతున్న మన దేశంలోకి ప్రవేశించాయి బొంబాయి, మద్రాస్, కలకత్తా తదితర నగరాలలో అభ్యుదయ కాముకులై యువకులు కొందరు బృందాలుగా ఏర్పడి రహస్యంగా పనిచేస్తూ కార్మికులను సంఘాలుగా ఆర్గనైజ్ చేయసాగారు. అరుదుగా లభించే మార్క్సిస్ట్ సాహిత్యాన్ని అధ్యయనం చేస్తూ కమ్యూనిస్టు సిద్ధాంతం పట్ల నిబద్ధతను పెంచుకున్నారు. కమ్యూనిస్టు ఒక వైపు జాతీయోద్యమంలో భాగంగా పనిచేస్తూ మరోవైపు రైతులు, కార్మికుల్ని సంఘటితం చేయసాగారు. విద్యార్థులుగా, విప్లకారులుగా విదేశాలకు వెళ్లి పలువురు అక్కడ కమ్యూనిస్టులుగా మారారు. అటువంటి వారిలో కొందరు 1920 లో సమావేశమై కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కాగా 1925 డిసెంబర్ ఆఖరి వారంలో ఉత్తర ప్రదేశ్ కాన్పూర్ లో భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక మహాసభ సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో నీ కమ్యూనిస్టు గ్రూపులగా వారు అక్కడికి చేరుకున్నారు. 1925 డిసెంబర్ 25 నుంచి 29 వరకు కాన్పూర్ లో పెండాల్లో ప్రత్యేక తొలిసారి సమావేశమైనారు. 26వ తేదీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సి.పి.ఐ) ఏర్పార్టును అధికారికంగా ప్రకటించారు. మనదేశంలో కమ్యూనిస్టు పార్టీ శాస్త్రీయ సోషలిజం సిద్ధాంతాన్ని మన దేశంలోకి తెచ్చింది. ప్రాచుర్యం కలిగించింది. ఆ సిద్ధాంతం వెలుగులోనే కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, వ్యవసాయ కార్మిక, అభ్యుదయ రచయితలు, ప్రజానాట్యమండలి, మహిళా సంఘాలను ఏర్పాటు చేసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా కార్యవర్గ సభ్యురాలు జె లక్ష్మి, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే ప్రమీల,బీసీ సంఘం జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ బాపరాజు, మహిళా సమైక్య మండల కార్యదర్శి %డ% అధ్యక్షులు సి. హెచ్ మాధవి, జ్యోతి, బి కే ఎం యు మండల కార్యదర్శి అధ్యక్షులు కే మహాలక్ష్మి, బి ఐలయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి జి నాగరాజు, రైతు సంఘం మండల కార్యదర్శి కనకయ్య, ఆటో యూనియన్ మండల కార్యదర్శి దండు మధర్, సిపిఐ పార్టీ మండల నాయకులు ఇస్తారి, సోమరాజు, ఆండాలు, నీలిమ, భారతమ్మ, మణెమ్మ, లక్ష్మి, సత్తమ్మ భీమరాజు, ఏడుకొండలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా శతజయంతి ఉత్సవాలు



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్) : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి నేటికీ 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో ఎర్రజెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ పాల్గొని వారు మాట్లాడుతూ 1917లో రష్యాలో జరిగిన మహా విప్లవం స్ఫూర్తితో మన దేశంలోని యువకులు ఆకర్షతులై కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటుకు నిర్ణయించి,1925 డిసెంబర్ 26 న మన దేశంలో కమ్యూనిస్టు అభిప్రాయాలు కలిగిన వారు దేశ నలుమూలల నుండి కాన్పూర్ లో సమావేశమై భారత కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేశారు.ఆనాటి నుండి నేటి వరకు దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలబడి ఎన్నో త్యాగాలు చేసి కార్మిక కర్షక శ్రమజీవుల కొరకు ఎన్నో మహత్తర పోరాటాలు సుదీర్ఘమైన పోరాటాలతో స్వతంత్ర తర్వాత ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంట్లో పనిచేసింది తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా హైదరాబాద్ సంస్థాన రాచరిక ఫ్యూడల్ పాలన బద్దలుకొట్టి భారత యూనియన్ లో వీలినం చేయటంలో ప్రధాన పాత్ర వహించింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలపాక యాదయ్య సిపిఐ మండల సహాయ కార్యదర్శి బాలగోని సత్యనారాయణ సీనియర్ నాయకులు ఎలగందుల అంజయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చలగంజి వీరస్వామి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తుఫల అభిలాష్ వలిగొండ పట్టణ కార్యదర్శి సుద్దాల సాయికుమార్ మండల కౌన్సిల్ సభ్యులు నరిగే యాదయ్య సల్వద్రి రవీందర్ మచ్చ లక్ష్మీనారాయణ మేడి దేవేందర్ నార్కట్పల్లి మచ్చగిరి బత్తుల బిక్షపతి బుర్ర మల్లేశం పట్టే వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం ఆధ్వర్యంలో వికలాంగులకు అవగాహన కార్యక్రమం







రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) : గోదావరిఖనిలోని బీసీ బాలుర హాస్టల్లో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం ఆధ్వర్యంలో వికలాంగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ డి ఆర్ ఎఫ్ టీమ్ కమాండర్ శ్రీ బబ్లూ బిశ్వాస్ మరియు అతని బృందం, రామగుండం సీడీపీఓ శ్రీమతి పాల్గొన్నారు. అలేక్య పటేల్, మనోచైతన్య స్కూల్ ఆర్గనైజర్ పద్మావతి ఎఫ్ ఆర్ వో-స్వర్ణలత మరియు ఆమె సిబ్బంది, బిసి హాస్టల్ లెక్చరర్లు మరియు సిబ్బంది,వికలాంగులు మరియు హాస్టల్ విద్యార్థులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో “అప్పు ఇచ్చుడు నేరమా” లఘు చిత్రం చిత్రీకరణ

## దామెర శంకర్ స్వీయ రచన దర్శకత్వంలో



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్ (శుభోదయం న్యూస్) : సాయితేజ క్రియేషన్స్ సమర్పణలో సీనియర్ దర్శకుడు దామెరా శంకర్ స్వీయ రచన దర్శకత్వంలో “ అప్పు ఇచ్చుడు నేరమా” అనే లఘు చిత్రాన్ని పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని వీర్లపల్లి గ్రామ శివారులోని ఈశ్వరకృప వృద్ధ ఆశ్రమంలో చిత్రీకరించారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పిటి స్వామి, సీతారాం రెడ్డి లతో పాటు రేయన్ బో స్కూల్ కరస్పాండెంట్ అమరెందర్ రావు, నాయకులు వంగ శ్రీనివాస్ పాల్గొని క్లాప్ కొట్టి షూటింగ్ ను ప్రారంభించారు. ఈ లఘు చిత్రంలో నటులు రవీందర్, విజయ్,తిరుపతి రెడ్డి, దయానంద్ గాంధీ, మూల శంకర్, సమ్మన్న, నజీర్, డాక్టర్ శంకర్ లింగం నటించగా అసిస్టెంట్ డైరెక్టర్ గా కుమార్ పటేల్, కెమెరా మేన్ శ్రీకాంత్, ప్రొడక్షన్ మేనేజర్ దామెరా రాజేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల నరసయ్య సేవాసమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అర్రూరు గ్రామపంచాయతీ పరిధిలోని మత్స్యగిరిగుట్ట వద్ద నివాసం ఉంటున్న ఎండి రషీద్ తండ్రి జానీమియా గుండెపోటుతో మరణించినందున వారి కుటుంబానికి 5,000/వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ నాయకులు బండారు నరసింహ రెడ్డి మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి యాదవ సంఘం అధ్యక్షులు కసిర బోయిన లింగయ్య మత్స్యగిరిగుట్ట ధర్మకర్త బండి రవికుమార్ కాంగ్రెస్ నాయకులు ఆవుల సత్యనారాయణ మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్యమాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య సేవా సమితి కార్యదర్శి పిట్టల సుధాకర్ సుంకి ఆనంద్ మీసాల మచ్చగిరి పిట్టల శివ రవ్వ నవీన్ యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి ప్రపత్తులతో గోదాదేవికి పూజలు



రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు ( శుభోదయం న్యూస్) : ధనుర్మాసోత్సవం సందర్భంగా మండలంలోని వైష్ణవాలయాలు, శ్రీవారి ఆలయాల్లో ధనుర్మాస పూజలు వైభవంగా జరుగుతున్నాయి. సాత్వికమైన ఆరాధనలకు ప్రధానమైన ధనుర్మాసంలో విష్ణువు ఆరాధనలతో పాటు, గోదాదేవి పూజలకు ప్రాధాన్యత ఉంది. గురువారం భక్తులు పూలు, పండ్లు, గాజులు అమ్మవారికి సమర్పించారు. ఆలయ పూజారులు ధనుర్మాస ప్రత్యేకమైన తిరుప్పావై పఠించగా భక్తులు శ్రద్ధతో ఆలకించారు. స్వామివారికి అమ్మవారికి పలు రకాల అభిషేకాలు నిర్వహించారు. గోదాదేవికి రేగుపండ్లు, గజమాల కైంకర్యం, చామంతి, గులాబీ, తులసీ దళాలతో అష్టోత్తర శతనామావళి అర్చన చేశారు. తెల్లవారుజాముననే మహిళలు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. రెంటాలలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో పూజారి పూరిమెట్ల జగన్నాథాచార్యులు, స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో అర్చకులు గొట్టిపాళ్ళ కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన గోదాదేవి పూజల్లో గ్రామ మహిళలు అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు నిర్వహించి ప్రత్యేక హారతులు పట్టి పాశురాలు పారాయణం చేశారు.

# వంగవీటి మోహన్ రంగా వర్థంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే, యార్లగడ్డ వెంకట్రావ్



విజయవాడ ( శుభోదయం న్యూస్) : గన్నవరం నియోజకవర్గంలో పలు చోట్ల నిర్వహించిన దివంగత నేత, స్వర్గీయ వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి కార్యక్రమాలలో శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ పాల్గొన్నారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామంలోని అంకిత అపార్ట్మెంట్స్ వద్ద ఏర్పాటు చేసిన రంగా విగ్రహానికి ఆయన నివాళులు అర్పించారు. అనంతరం రామవరప్పాడు పిసిఆర్ కాలనీ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కూటమి నాయకులతో



కలిసి అవిష్కరించారు. అనంతరం పూలమాలలు వేసి వంగవీటి రంగాకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాపేదలు, వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు. వంగవీటి మోహన రంగ భౌతికంగా మన మధ్య లేకపోయినా పేదల కోసం ఆయన చేసిన మంచి, అణగారిన వర్గాల హక్కుల కోసం చేసిన పోరాటాల ద్వారా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటాయని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. రాజకీయ చరిత్రలో జైలు గోడల మధ్య ఉండి ప్రజల అభిమానం తో గెలిచిన ఒకే ఒక్క రాజకీయ యోధుడు వంగవీటి మోహనరంగా అని కొనియాడారు. వంగవీటి మోహన రంగా కలలు కన్నా ఆశయాలను కొనగిస్తామని అన్నారు. పేద, బడుగు-బలహీన వర్గాల కోసం పనిచేసిన వ్యక్తి వంగవీటి రంగ అని అందుకే ఆయన మరణించి 36 ఏళ్ళు అవుతున్న ఇప్పటికి ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలు చేసుకుంటున్నామని అది నిజమైన ప్రజా నాయకుడికి వున్నా లక్షణమని అన్నారు.

# కోట్లాది మంది అభిమానం రంగాకే సొంతం:ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు ( శుభోదయం న్యూస్) : వంగవీటి మోహనరంగా చరిత్రలో నిలిచిపోయిన వ్యక్తి అని.. కోట్లాది మంది ప్రజల అభిమానం ఆయనకే సొంతమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి తెలిపారు. గురువారం శ్రీనివాసరావు పేటలోని అచ్చయ్య డాబా సెంటర్ లో వంగవీటి మోహన రంగా వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి కాపునేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... మాట ఇస్తే ప్రాణం పోయే వరకు పొరాడే వ్యక్తి వంగవీటి మోహనరంగా అని,కులాలకు,మతాలకు రాజకీయాలకు అతీతంగా వంగవీటి రంగా ప్రజల గుండెల్లో నిలిచారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. పేదల పెన్నిధి అయిన రంగాను 36 ఏళ్లుగా ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని, ఆయన ఆశయాల కోసం మనం కృషి చేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళ హరి, సోమి ఉదయ్ కుమార్, నాగూర్ వలి, కొర్రపాటి నాగేశ్వరరావు, నిమ్మల వెంకట రమణ,మేళం సైదయ్య,యాకోబు,మామిడి రామారావు,వెంకట సాయి,చాంద్,రవీంద్ర,నాజర్ వలి, అంజి, సుబ్బారావు, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం గర్వించదగ్గ మహానటి సావిత్రి జనసేన అధికార ప్రతినిది ఆళ్ళ హరి



గుంటూరు ( శుభోదయం న్యూస్) : మహానటి సావిత్రి తన అసమాన్యమైన నటనతో తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. సావిత్రి వర్ధంతి సందర్భంగా గురువారం నాజ్ సెంటర్ కూడలిలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి అయన ఘన నివాళులర్పించ్చారు. ఆమె సహజ నటనకు, ప్రత్యేకించి తన కళ్ళతో చేసే వ్యక్తీకరణకు మంత్ర ముగ్దులు కానీ వారుండరని పేర్కొన్నారు. నటనలోనూ , దాతృత్వం లోనూ ఆమెకెవరూ సాటిరారన్నారు. దేశ కోసం నిలువుదోపిడీ ఇచ్చిన గొప్ప దేశభక్తురాలు సావిత్రి అని కొనియాడారు. కొత్తగా సినీ పరిశ్రమలోకి రావాలనుకున్నవారికి సావిత్రి జీవితం ఒక మహా నటనా గ్రంధాలయమన్నారు. సావిత్రిలాంటి నటనా విధుషీమణులు అరుదుగా ఉంటారని ఆళ్ళ హరి అన్నారు ఈ కార్యక్రమంలో వీర మహిళ రామిశెట్టి ధరణి , కటకంశెట్టి విజయలక్ష్మి, కోలా అంజి , వడ్డె సుబ్బారావు , నండూరి స్వామి , స్టూడియో బాలకృష్ణ , హాఫీజ్ , సాయి, సోమి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జైలు నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన జైళ్ల శాఖ డీఐజీ ఎం.ఆర్.రవికిరణ్



విజయనగరం జిల్లాలో ( శుభోదయం న్యూస్) : జిల్లా జైలు నిర్మాణానికి డిసెంబరు 26న స్థల పరిశీలన చేసినట్లుగా జైళ్లశాఖ కోస్తాంధ్ర డీఐజీ ఎం.ఆర్.రవికిరణ్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో జైలు నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లుగా కోస్తాంధ్ర జైళ్లశాఖ డీఐజీ ఎం.ఆర్.రవికిరణ్ తెలిపారు. ఇందులో భాగంగా విజయనగరం మండలం సారిక గ్రామ సమీపంలో అందుబాటులో ఉన్న 7 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఆయన పరిశీలించారు. జైలు నిర్మాణానికి 10 ఎకరాల విస్తీర్ణంలో స్థలం అవసరం కాగా, సారిక గ్రామం సమీపంలో 7 ఎకరాల ప్రభుత్వ స్థలం మాత్రమే అందుబాటులో ఉందన్నారు. జైలు నిర్మాణంకు సదరు స్థలం అనుకూలంగా ఉందో లేదో అని పరిశీలనకు రాజమండ్రి నుండి విజయనగరంకు కోస్తాంధ్ర జైళ్లశాఖ డీఐజీ ఎం.ఆర్.రవికిరణ్ విచ్చేసినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలోడీఐజీ ఎం.ఆర్.రవికిరణ్ తోపాటు జిల్లా సబ్ జైళ్ల శాఖ ఇంఛార్జి ఎస్.శివప్రసాద్, సబ్ జైల్ పర్యవేక్షణ అధికారి బి.సంపత్ కుమార్ రెడ్డి ఉన్నారు.

# టంగుటూరులో జరిగిన సిపిఐ శత జయంతోత్సవాలు!






టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- టంగుటూరు మండల కేంద్రంలో సిపిఐ శత జయంతోత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఏపీ హేతువాద రాష్ట్ర అధ్యక్షులు ఎంకే బేగ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషలిజాన్ని పీడిత తాడిత ప్రజా హక్కులను కాపాడడంలో సిపిఐ పార్టీ ప్రముఖ పాత్ర వహిస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎన్ని అవరోధాలు ఎదురైనా ఎదురొడ్డి నిలిచి ప్రజా పోరాటాలు చేయడం అనేది చాలా గర్వనియమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు టి ప్రభాకరరావు తదితర పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# వైయస్ఆర్‌సీపీ పోరుబాటను జయప్రదం చేయండి - ఇంచార్జి దద్దాల



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మెహన్ రెడ్డి పిలుపు మేరకు రేపు శుక్రవారం చేపట్టిన పోరుబాట కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పిలిపునిచ్చారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు విద్యుత్ చార్జీలను పెంచబోమని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజల నడ్డి విరిచేలా విద్యుత్ చార్జీలను పెంచిందని ఈ సందర్భంగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంటు చార్జీలు వెంటనే తగ్గించాలని, గృహ వినియోగదారులపై మోపిన భారాన్ని తగ్గించాలని కోరుతూ రేపు ఉదయం 10:30 గంటలకు నియోజకవర్గ కేంద్రమైన కనిగిరిలోని విద్యుత్ డీఈ కార్యాలయం వద్ద పోరుబాట కార్యక్రమం నిర్వహించి పెంచిన కరెంటు చార్జీలకు వ్యతిరేకంగా నిరసనతో విద్యుత్ అధికారులకు వినతిపత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు.ముందుగా కనిగిరి చెక్ పోస్టు వైయస్ఆర్ విగ్రహం వద్ద నుంచి కందుకూరు రోడ్డులోని ఆర్టీసీ డిపో వద్ద వున్న ఎలక్ట్రికల్ డీఈ కార్యాలయం వరకు ప్రజలు మరియు పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.

# విద్యుత్ ఛార్జీల పెంచిన పాపం.. జగన్మోహన్ రెడ్డిదే




కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు ( శుభోదయం న్యూస్) : విద్యుత్ ఛార్జీల పెంచినపాపం జగన్మోహన్ రెడ్డిదేనని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి ఆరోపించారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్ లో తెలుగుదేశం పార్టీ నాయకులుతో కలసి మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. సంక్షోభాలు సృష్టించి ప్రజలను కష్టాల పాలు చేయడం, వాటిని చూసి పైశాచిక ఆనందాన్ని పొందడం జగన్ నైజం. తన ఐదేళ్ల పాలనలో ఇలాంటి ఎన్నో పైశాచిక ఆనందాలు పొందాడు జగన్. ఇలా తన వికృత చేష్టలతో విద్యుత్ రంగాన్ని కూడా సంక్షోభంలోకి నెట్టేశాడు. 13 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజల నెత్తిన మోయలేని భారాన్ని వేశాడు. అవకతవకలు ,అవినీతితో విద్యుత్ రంగాన్ని కకావికలం చేశాడు. ఈ నిజాలన్నిటిని దాచిపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ధర్నా చేయడానికి సిగ్గు లేకుండా సిద్ధమయ్యాడు. తుగ్లక్ లాంటి జగన్ చర్యలను తిప్పి కొట్టడానికి ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారు.

జగన్ అవినీతి వల్లే రూ.1,29,000 కోట్ల విద్యుత్ భారాలు

2019-24లో జగన్ అవినీతి, అసమర్థతతో జరిగిన నష్టం 81,768 కోట్లు 1.వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం - .32,166 కోట్లు 2.విద్యుత్ సంస్థలపై పెరిగిన అప్పులు49,596 కోట్లు మొత్తం 81,768 కోట్లు 2019-24లో జగన్ అవినీతి, అసమర్థతతో జరిగిన నష్టం 1,29,503 కోట్లు1. వీటీపీఎస్, కృష్ణపట్నం థర్మల్ ప్లాంట్ల ఏర్పాటులో జాప్యంతో నష్టం - 12,818 కోట్లు 2.పోలవరం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు జాప్యంతో నష్టం4,737 కోట్లు 3.స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్లతో నష్టం2,691 కోట్లు 4.ఏడాదికి 7000 మెగావాట్ల సోలార్ పవర్ (సెకి) నష్టం3,85 కోట్లు 5.అప్పులపై వడ్డీ భారం10,892 కోట్లు 6.ఏపీ డిస్కంలు, ఏపీపీడీసీఎల్ నిర్వహణా వైఫల్యాలతో నష్టం9,618 కోట్లు 7.జెన్ కో ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గించడం వల్లనష్టం3, 135కోట్లు మొత్తం1,29,503కోట్లు. ఈ ఈ సమావేశంలో టీడీపీ నాయకులు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# కాకొల్లువారి పల్లి రోడ్డు చూడ తరమా!



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్) :ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం లోని రామాపురం పంచాయతీ లోని కాకొల్లువారిపల్లి గ్రామం లో రోడ్డు దుస్థితి ఇది.ఈ గ్రామంలో ఉన్నత పాఠశాల, విద్యార్థుల హాస్టల్ ఉన్నాయి. ప్రస్తుతం ఈ గ్రామం లోని ప్రధాన వీధి చినుకు పడితే నడవలేని దుస్థితి ఏర్పడింది.వర్షం వస్తే చాలు ఇదే చిత్రం ఇక్కడ పునరావృతం అవుతుంది. అయితే గతం లో ఇక్కడ రోడ్డు మంజూరు అయింది.కానీ కొన్ని కారణాల వలన రోడ్డు నిర్మాణం జరగలేదు. ఫలితం గా ఈ పరిస్థితి ఏర్పడింది.సంబంధిత అధికారులు స్పందించి ,ఈ రోడ్డు కు కొత్త రూపు తీసుకు వస్తారు అని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రభుత్వం మారినా తీరుమారని దగదర్తి అధికారులు




దగదర్తి ( శుభోదయం న్యూస్) : తెలుగుదేశంపార్టీకూటమి ప్రభుత్వంఏర్పాటుచేసి ఆరు నెలలుపూర్తయినప్పటికీ ఇప్పటివరకుదగదర్తి సచివాలయంలోమాజీ ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డి, కావలిమాజీశాసనసభ్యులు ప్రతాప్ కుమార్ రెడ్డిఫోటోలుఇంకా తొలగించకపోవడంవిడ్డూరంగా ఉంది. ఈచిత్రంచూచి సచివాలయానికివచ్చిన ప్రజలురాష్ట్రంలోఏప్రభుత్వం అధికారంలోఉందోఅర్థంకాక తలలుగోక్కుంటున్నారుఈ విషయంపై రాష్ట్రతెలుగుదేశం పార్టీఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు గతంలోపలుమార్లుసంబందిత అధికారులతోమాట్లాడినా అధికారులతీరుమారకపోవడం సోచనీయం.దగదర్తిమండల ప్రజలుఎంత అమాయకులైనప్పటికీ అధికారుల నిర్లక్ష్యం ఇంతమితిమీరడానికిఇదిప్రత్యక్ష నిదర్శనం.కూటమిప్రభుత్వం ఏర్పడినతరువాత నియోజకవర్గంలోనిఅన్ని కార్యాలయాల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలుఏర్పాటుచేయమనిఆదేశాలుజారీచేయడంజరిగింది.కానీదగదర్తిసచివాలయంలో మాత్రంఈనాటికి ప్రభుత్వపెద్దల ఫోటోలుఏర్పాటుచేయడం కాదుకదా.. మాజీనేతలఫోటోలు తొలగించినదాఖలాలేకనబడటం లేదు.ఇప్పటికైనాఅధికార యంత్రాంగంతీరుమార్చుకొని దగదర్తిసచివాలయంలో వైసీపీనేతలఫోటోలనుతొలగించి, తెలుగుదేశంపార్టీఏర్పాటుచేసిన కూటమిప్రభుత్వనేతలఫోటోలను ఏర్పాటుచేయాలని ప్రజలుకోరుతున్నారు.ఫోటోలను మార్చేవిషయంలో ఇంకా అధికారులుఅలసత్వంవహిస్తే, దగదర్తిమండలంలో వైసీపీప్రత్యేక పాలనసాగిస్తోందనడంలో ఎటువంటిసందేహంలేదు.

# రామాయ పట్నం పోర్టు.

## .ప్రకాశం జిల్లా ప్రజల ఆశలు నీరుకార్చిన జిల్లా రాజకీయాలు

### ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లా మధు




ఒంగోలు, (శుభోదయం న్యూస్): రామాయపట్నం పోర్టు...ప్రకాశం జిల్లాకి కొబ్బరి కాయ పీచు అన్న దొరుకుతుంది అనుకున్నాం కొబ్బరి పీచు

**లోపలి కొబ్బరి మరియు కొబ్బరి నీళ్ళు నెల్లూరు జిల్లా వారికా...?**

పరిశ్రమలు మన భూమి మీద..... అనుబంధ సంస్థలు , ఉద్యోగాలు, ఆదాయం నెల్లూరు జిల్లా వారికి.కొత్త రాష్ట్ర ప్రభుత్వం వచ్చి షుమారు ఏడు నెలలు గడుస్తున్నా కందుకూరు నియోజకవర్గం మరియు రామాయపట్నం పోర్ట్ ప్రకాశం జిల్లాలో కలపడం ఇంత వరకు ఒక్క ప్రకటన ప్రభుత్వం దగ్గర నుంచి రాకపోవడం జిల్లా ప్రజలు నిరాశ చెందుతున్నారు. మహానాడు సందర్భంగా, పాదయాత్ర సందర్భంగా, ఎన్నికలు సందర్భంగా రావడం తో కందుకూరు, రామాయపట్నం పోర్ట్ కలుపుతాం అని వాగ్దానం చేశారు చీఫ్ మినిస్టర్ గౌ. శ్రీ. నారా చంద్రబాబు నాయుడు గారు, ఐటీ, విద్యా శాఖ మంత్రివర్యులు గౌ. శ్రీ నారా లోకేష్ గారు ఇద్దరూ కానీ ఈ మధ్య జరిగిన శాసన సభ సమావేశాల్లో ఈ అంశాలు ప్రకటన లేకపోవడం అలాగే కొత్తగా ఎన్నికయిన శాసన సభ్యులు కూడ ప్రస్తావన చేయకపోవడం చాలా చాలా దురదృష్టకరం. ఈమధ్య కాలంలో బీపీసీఎల్ ఆయిల్ రెఫైనరీ దశల వారీగా రాష్ట్రములో 95 వేల కోట్ల పెట్టుబడులతో గ్రీనఫీల్డ్ ప్రాజెక్టు ఏర్పాటు కు నిర్ణయం తీసుకున్నారు. అలాగే రామాయ పట్నంలో 6,100 కోట్లు తో ముందస్తు కార్యకలాపాలు కోసం సంస్థ పాలకమండలి సమావేశం లో ఆమోదముద్ర వేశారు అందుకు రాష్ట్ర ప్రభుత్వంకి అభినందనలు తెలీయజేస్తున్నారు. ఇపుడు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రకాశం జిల్లాలో కందుకూరు, రామాయ పట్నం వెంటనే కలపాలి. లేకపోతె రెండు జిల్లాల మధ్య సమస్య రావడానికి అవకాశం ఉంటుంది ఎందుకు అంటే ఈ ప్రాజెక్ట్ వలన లక్ష మందికి ఎంప్లాయిమెంట్ అవకాశం ఉంటుంది. ప్రాజెక్టు కు 5 వేల ఎకరాలు అవసరం. పూర్తి అయిన తరువాత చాలా మందికి ఉపాధి అవకాశం ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మేము మరల అధికారంలోకి వస్తే కందుకూరు నియోజకవర్గం కి తిరిగి ప్రకాశం జిల్లా కలుపుతాం అన్నారు . అలాగే రేపు ముఖ్యమంత్రి గారిని కూడ అడగవలసిన అవసరం ఎంతైనా ఉంది జిల్లా శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, ప్రజాప్రతినిధులు బాధ్యత ఎంతో ఉంది అందరికి అలాగే అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కూడ స్పందించి ప్రకాశం జిల్లాలోనే కందుకూరు నియోజకవర్గం మరియు రామయపట్నం ఓడరేవు ఉండే విధంగా భారీ పరిశ్రమలు కూడ తరలిపోకుండా తిరిగి మన జిల్లాలో ఉండే విధంగా చూడవలసిన బాధ్యత కూడ ఉంది. కందుకూరు, రామయపట్నం పోర్ట్ జిల్లా భవిష్యత్..

# ఆదరణ కేంద్రంలో దుస్తులు పంపిణి




బిట్రగుంట(శుభోదయం న్యూస్ ):బోగోలు మండలం అల్లిమడుగు సంఘం రాష్ట్రగిరిజన జె ఎ సి ఉపాధ్యక్షులు సముద్రాలదావీదుతల్లి సముద్రాలలక్ష్మమ్మ జ్ఞాపకార్థం భవానిఎడ్యుకేషనల్ సొసైటి ఆదరణకేంద్రంలోబుధవారం అనాథలకుభోజనం, బట్టలు పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో సముద్రాలలక్ష్మమ్మమనవడు తమ్మిశెట్టిహరిబాబుమాట్లాడుతూ తనఅమ్మమ్మ జ్ఞాపకార్థం ఆదరణకేంద్రానికితమవంతు సహకారంఎల్లప్పుడూఉంటుందని పిల్లలుబాగచదువుకొని ప్రయోజకులుకావాలని తెలిపారు,కెనడాలోఉంటున్న సముద్రాలలక్ష్మమ్మ మునిమనవడు అరవింద్ తనమొదటినెల జీతంతోఆదరణకేంద్రంలోనిపి ల్లలకుభోజనం ఏర్పాటుచేశారు. పై కార్యక్రమంలోప్రవీణ్, రాంబాబు, మేరి, రాశిసెల్వి, ఏసోబు, విజయ్, ప్రభుసాయి, జగదీశ్ తదితరులు పోల్గొన్నారు.

## పామూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డి.ఎస్.పి మహేశ్వరరావు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎం మహేశ్వరరావు పామూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబులతో మాట్లాడి మండల పరిస్థితులు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల విషయంలో రాజీ లేదని అన్నారు. మండల ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలని, వాహనదారులు వాహనాల సరైన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.

## ఘనంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ) శతాబ్ది వార్షికోత్సవం



రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : భారత కమ్యూనిస్ట్ పార్టీ( సిపిఐ) శతాబ్ది వార్షికోత్సవాన్ని మండలంలోని జెట్టిపాలెం గ్రామంలో సిపిఐ మండల కార్యదర్శి కేతావత్ రంగనాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండా ఆవిష్కరించి శతాబ్ది వార్షికోత్సవాలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం పేద, బడుగు, బలహీనవర్గాలు, కార్మిక, కర్షకుల కోసం నేటికీ అలుపెరుగని పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. పీడిత ప్రజానీకం, బడుగు బలహీన వర్గాల తరఫున ప్రభుత్వాలపై రాజీలేని పోరాటాలు చేస్తూ దేశ ప్రజల హృదయాలలో కమ్యూనిస్టు పార్టీ చిరస్మరణీయ స్థానం వదిలవరుచుకుందని, అటువంటి కమ్యూనిస్ట్ పార్టీ సభ్యులమై ఉండడం తమకెంతో గర్వకారణం అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలని, విద్యుత్తు ట్రూ అప్ చార్జీల భారం వినియోగదారులపై మోపటం సరికాదని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ప్రతి ఒక్కరూ కమ్యూనిస్టులుగా సమాజంలో జరుగుతున్నఅవినీతి ,అన్యాయం,దురాక్రమణల పై పోరాటం చేసినప్పుడే నిజమైన కమ్యూనిస్టువాదిగా సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ సెక్రెటరీ దేరంగుల శ్రీనివాసరావు, శివ కోటేశ్వరరావు, గురవయ్య, మాధవరావు, వీరస్వామి, ఉప్పుతోళ్ల వెంకటేశ్వర్లు, రాజు తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళా దుర్మరణం



సిద్ధవటం, మండల విలేకరి జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): మండలంలోని, కడప చెన్నై జాతీయ రహదారి, కనుమల్లో పల్లి శనీశ్వర గుడి సమీపాన రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణంచెందింది పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి సిద్ధవటం మండలం,పెద్దపల్లి గ్రామ పంచాయతీ కడప చెన్నై జాతీయ రహదారి, మందగిరి శనీశ్వర స్వామి ఆలయం సమీపంలో గురువారం ఉదయం అట్లూరు,మండలం కమలకూరు గ్రామం నుండి ద్విచక్ర వాహనంలో కడప వైద్యశాలకు రామలక్ష్మమ్మ (55) రామకృష్ణారెడ్డి (24) రోడ్డు మార్గాన వెళుతుండగా వర్షానికి,ద్విచక్ర వాహనం స్పీడ్ బ్రేకర్ వద్ద అదుపుతప్పడంతో నేషనల్ హైవే పై రామ లక్ష్మమ్మ పడి కర్నూల్ నుండి చెన్నైకి వెళ్తున్న లారీ కిందపడి మృతి చెందింది శవ పంచనామా నిమిత్తం రిమ్స్ తరలించి కేసు నమోదు చేసినట్లు ఒంటిమిట్ట మండల ఇన్చార్జ్ ఎస్ఐ శివ ప్రసాద్ తెలియజేశారు.

# వైద్య సిబ్బందిపై డీఎంహెచ్ఓ ఆగ్రహం వ్యక్తం




సిద్ధవటం, మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): మండలంలోని మోదిన్ సాహెబ్ పల్లె పాఠశాల నందు గురువారం నిర్వహించిన రాష్ట్రీయ, బాల సురక్ష కార్యక్రమాన్ని డిఎంహెచ్వో నాగరాజు ఆకస్మిక అతనికి చేసి వైద్య సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలో ఉన్న అంగన్వాడి,ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు,ఎత్తు, బరువు, హిమోగ్లోబిన్, పరీక్షలు చేసి ప్రతి విద్యార్థి ఆరోగ్య వంతులుగా ఉండేటట్లు మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య నమోదు చేయాలని సిబ్బందికి డీఎంహెచ్వో ఆదేశించారు కడప చెన్నై జాతీయ రహదారి మాధవరం, ఉప్పరపల్లి, పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రత ఉండడంపై ఆయన మండిపడ్డారు పల్లె ప్రాంతాల్లో మలేరియా టైఫాయిడ్,డెంగ్యూ వంటి జ్వరాలు,ప్రజలకు సోకకుండా అప్రమంతంగా ఉండి తగు సలహాలు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు104, వైద్య సేవలు ప్రతి గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాధవరం ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యుడు, డాక్టర్ శివకుమార్,సూపర్వైజర్ రమణయ్య వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## భైరవకోనలో పర్యటించిన ఏపీ రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి





కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం వైసీపీ నాయకులు, ఏపీ రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి భైరవకోనను సందర్శించారు. ధనుర్మాసం సందర్భంగా భైరవకొనలో కొలువై ఉన్న శ్రీ త్రిముఖ దుర్గాదేవిని కాలభైరవ స్వామిని సకుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బ్రహ్మారెడ్డి, అచ్చాల అంజి, తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా




బుచ్చయ్యపేట, మండలం రిపోర్టర్ జి.శ్రీను (శుభోదయం న్యూస్): బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్ ను గురువారం ఆకస్మిక తనిఖీ జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా నిర్వహించారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూఅసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలి. ప్రధాన కూడళ్ళు, వ్యాపార సముదాయాల ఇతర ముఖ్యమైన ప్రదేశాల వద్ద, ప్రజల సహకారం తో తప్పక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి తెలిపారు.గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు మరియు రవాణా జరిగే మార్గాలలో ఆకస్మిక. డైనమిక్ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ప్రధాన రోడ్డు మార్గాలు వద్ద నే కాకుండా ఏజెన్సీ నుండి వచ్చే ఇతర రోడ్ మార్గాల వద్ద వాహనాలు తనిఖీ చేయాలి. మాదక ద్రవ్యాల మత్తును సంకల్పం కార్య క్రమం ద్వారా తరిమేద్దాం పిలుపునిచ్చారు.సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. సైబర్ నేరాలు పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారించేందుకు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించే లా పటిష్టంగా ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.దొంగతనాలు మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నివారించేందుకు పగలు, రాత్రి గస్తీలను పునర్వ్యవస్థీకరించి నేరాలు నివారించేందుకు పటిష్ట గస్తీ ఏర్పాటు చేయాలన్నారు.పోలీసు స్టేషన్ నిర్వహణ, విధులు,సిబ్బంది పని తీరు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్ మరియు వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.తీవ్రమైన కేసుల సీడీ ఫైల్స్ ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని తగు సూచనలు ఇచ్చారు. స్టేషను ప్రాంగణంలో గల వాహనాలు ఏ కేసుల్లో సీజ్ చేసినవి, ఎందుకు స్టేషను ప్రాంగణంలో ఉన్నవి అన్న విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీజ్ చేసిన వాహనాలకు ఆయా కేసుల వివరాలను ట్యాగ్ చేయాలన్నారు.విచారణ ఇంకా పూర్తికాని కేసులలో విచారణను వేగవంతం చేయాలని, ఛార్జ్ షీట్ త్వరితగతిన వేసి కోర్టు అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన ట్రైల్స్ కి వచ్చేలా చేయాలని ప్రత్యేకంగా సూచించారు.రౌడీ షీటర్స్ మరియు చెడునడత కలిగిన వ్యక్తుల వివరాలు తెలుసుకుని, ప్రస్తుతం వారు జీవనోపాధికి ఏమేమి పనులు చేస్తున్నారో ఆరా తీశారు. వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు మరియు సమస్యలు గూర్చి ఆరా తీశారు.ఈ కార్యక్రమం లో కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ జి కోటేశ్వర రావు , ఎస్సై ఎ.శ్రీనువాసరావు మరియు సిబ్బంది హాజరు గా ఉన్నారు.

# సిపిఐ 100 సంవత్సరాలు పురస్కరించుకుని అభిమానుల సంబరాలు

### కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్): మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వంద రోజులు పూర్తయిన సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు నడుమ అంబేద్కర్ సర్కిల్లో గురువారం సిపిఐ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి రెడ్డప్ప ఆధ్వర్యంలో కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. సిపిఐ నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి పేద ప్రజల కోసం తమ గొంతును వినిపిస్తూ అనాది కాలంలో పోరాటంలో ప్రాణాలు అర్పించిన కారల్ మార్క్ వంటి మహనీయులు ఈ పార్టీకి పునాది రాళ్లు వేస్తూ పోరాటపటిమను చైతన్య పరుస్తూ బావి తరాలకు దిక్సూచిగా సిపిఐ పార్టీ ముందుకు నడుస్తుందని, 100రోజుల పండుగను ఇంత వైభవంగా జరుపుకోవడం ఆనందదాయకమని, ప్రభుత్వానికి ప్రజల సమస్యలను కంటికి కట్టినట్లు చూపించి పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, మండలంలో అనేక ప్రజా సమస్యలు తాండ వెళుతున్నాయని, ప్రభుత్వానికి ఒకే ఒక విన్నపంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాన్ని కేటాయించాలని, రైతులకు ఇన్పుట్ సబ్సిడీని వెంటనే అందజేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రెడ్డప్ప, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చౌడప్ప యాదవ్, రైతు సంఘం డివిజన్ నాయకులు మహమ్మద్ ఇక్బాల్, నరసింహులు, రావణమ్మ, మంజులమ్మ, ఓబులేసు మరియు డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి దేవస్థానం వారి కళ్యాణ మండపాన్ని అభివృద్ధి పరచండి

### రాయల్ పీపుల్స్ ఫ్రంట్ కన్వీనర్ లక్ష్మణ కుటాల



తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్): నవనారసింహ క్షేత్రాలలో శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయం అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెలసిన ప్రాంతం శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణం.ఇటువంటి పుణ్య క్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం హిందూసాంప్రదాయాల ప్రకారం వివాహాలు జరుపుకోవడానికి శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారు తిరుమల తిరుపతి దేవస్థానం వారికి కళ్యాణ మండపం కోసం అధికారికంగా స్థలాన్ని ఇవ్వడం జరిగింది.ఆ కళ్యాణ మండపంలో వివాహాలు జరుగుతూ ఉండేవి కానీ గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహణ లోపం కారణంగా ప్రస్తుతం ఆ కల్యాణ మండపం నిరుపయోగంగా ఉంది.శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనం కోసం కర్ణాటక , తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల సంఖ్య కూడా క్రమేణా పెరుగుతూ వస్తున్న కారణంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఆ కళ్యాణ మండపాన్ని అభివృద్ధి పరిచి భక్తులకు గదులను , పార్కింగ్ సదుపాయంతో పాటుగా కల్పించాలని తిరుమల తిరుపతి దేవస్థానం వారి నుంచి కళ్యాణ మండపం స్థలాన్ని సర్వే చెయ్యడానికి వచ్చిన రేరాజు సియోధర్ గారికి కూటమి తరపున రాయల్ పీపుల్స్ ఫ్రంట్ తరపున వినతి పత్రం అందించడం జరిగింది.వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ మీరు అందించిన వినతి పత్రాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం వారికి అందిస్తానని సాధ్యం అయినంత తొందరగా కళ్యాణ మండపాన్ని అభివృద్ధి పరుస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కదిరి జన సేన పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు,రాయల్ పీపుల్స్ ఫ్రంట్ కన్వీనర్ లక్ష్మణ కుటాల భారతీయ జనతా పార్టీ, నాయకులు సేవా భారతి శరత్ కుమార్ రెడ్డి , హరినాథ్ నాయుడు , అరుణ్ కుమార్ , మనోజ్ , గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

# మూలగుంటపాడు గ్రామ సభలో రీ-సర్వే సమస్యలపై ఈర్ఓ కు అర్జీ సమర్పణ



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):-నిన్న జరిగిన మూలగుంటపాడు గ్రామ సభలో కొండేపి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఈర్ఓ అరవ కుమార్ రీ-సర్వే వల్ల ఆగిపోయిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇబ్బందుల గురించి, అలాగే రైతులు సబ్ డివిజన్, ర్ .ఓ .ర్ ప్రక్రియల గురించి అర్జీలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ న్యాయ విభాగం అధ్యక్షులు శ్రీనివాసులు (నాయుడు) , తహశీల్దారు , మండల రెవెన్యూ అధికారి ప్రసాద్ , నరాల సుధాకర్ రావు, మల్లికార్జున, మధు, మురళి, నాగార్జున, లక్ష్మణ్, రైతులు, విఆర్ఓ , మండల సర్వేయర్ , మరియు అధికారులు పాల్గొన్నారు.

## విప్లవకారుల ఐక్యతతో ప్రజా ఉద్యమాన్ని బలోపేతం చేద్దాం!

### ఎడ్ల రవికుమార్. సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ టౌన్ నాయకులు




గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్ (శుభోదయం న్యూస్): ఈనెల 28వ తారీఖున హైదరాబాద్. లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ రెండు పార్టీల విలీన సభ జరుగుతుంది విలీన సభను న్యూ డెమోక్రసీ పార్టీ శ్రేణులు విప్లవ అభిమానులు అందరూ సభకు హాజరై జయప్రదం చేయాలని కోరుతూ గోదావరిఖని గంగానగర్ లో పోస్టల్ ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్యక్రమం లో సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ టౌన్ నాయకులు ఎడ్ల రవికుమార్ మాట్లాడుతూ దేశంలోని విప్లవకారులందరూ ముఖ్యం కావాలని ప్రజల పక్షాన పోరాడే రెండు న్యూ డెమోక్రసీ పార్టీలు ఈనెల 28న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో విలీన సభ జరుగుతుందని సభను జయప్రదం చేయాలని విప్లవ పార్టీల ఐక్యతతో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించవచ్చని అన్నారు. యొక్క విలీన సభ ను జయప్రదం చేయాలని విప్లవ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు తిప్పని రాంకీ, ఐ ఎఫ్ టీ యు నాయకులు ముచ్చకోళ్ల బాలకృష్ణ, ఎడ్ల రాజ్ కుమార్, ఎం మైపాల్, వి శ్రీనివాస్, జె లక్ష్మణ్, శ్రీకాంత్, జగన్, గట్టయ్య,పాల్గొన్నారు.

## మర్రి చెట్టు కింద మనోళ్లు చిత్రం చిత్రీకరణ హైదరాబాదులోని సారథి స్టూడియోలో



గోదావరిఖని, టౌన్ రిపోర్టర్ – సురేష్ (శుభోదయం న్యూస్) : నరేశ్ వర్మ ముద్దం దర్శకత్వంలో ప్రమోద్ దేవ, రణధీర్, కీర్తన స్వర్గం ముస్కాన్ రాజేందర్‌హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సరికొత్త చిత్రం 'మర్రిచెట్టు కింద మనోళ్లు' ముహూర్తం షాట్ ను హైదరాబాద్ లోని సారథి స్టూడియో లో చిత్రీకరించారు. శ్రీ నారసింహ చిత్రాలయ బ్యానర్స్ పై రూపొందుతున్న ఈ సినిమాలో లిరిషా, "బేబీ' ఫేమ్ ప్రభ, బాబుమోహన్, అన్నపూర్ణమ్మ, కుంతి శ్రీనివాస్, నాగమహేశ్, అప్పాజీ, రఘుబాబు, సునీతామనోహర్, అశోక్ కుమార్, ఘర్షణ శ్రీనివాస్, దువ్వాసి మోహన్, రమేశ్ చిన్నా, సమ్మెట గాంధీ. పృథ్వీ లతో పాటు రామగుండం పారిశ్రామిక ప్రాంతనికి చెందిన కళాకారులు నటిస్తున్నాట్లు దర్శకుడు నరేశ్ వర్మ తెలిపారు. సీనియర్ నటుడు బాబుమోహన్ నటీనటులపై క్లాప్ కొట్టాగా, రాజీవ్ కనకాల, తెలుగు ఫిలిం చాంబర్ అధ్యక్షుడు దామోదర ప్రసాద్, నిర్మాత సీ కల్యాణ్, టీఎంఏఏ ప్రెసిడెంట్ రష్మీ ఠాగూర్ ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. చిత్ర దర్శకుడు నరేశ్ వర్మ మాట్లాడుతూ.. ప్రారంభానికి ముందే ఈ సినిమా టైటిల్ జనాల్లోకి వెళ్లిపోయిందని, ఈ సినిమాను ఆదరించాలని అందరిని కోరారు. కార్యక్రమంలో స్ధానిక కళాకారులు దామెరా శంకర్, రాజేష్, రహీమ్, బాయి శ్రీను, గురుమూర్తి, దయ నర్సింగ్,స్వప్న తదితరులు ఉన్నారు.

## నిరుపేద అడపడచు పెళ్లికి ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన కొండేటి రాములు సత్యలక్ష్మిల కూతురు రమ్య వివాహం గురువారం రోజు జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన ఆడబిడ్డ పెళ్లి కానుకగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నక్కల మాధవరెడ్డి 10,000/వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ వెంకటేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జక్క దామోదర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పలుసం భాస్కర్, జక్కిడి చంద్రారెడ్డి, బుగ్గ మల్లయ్య, పర్వతం రాజు, బుగ్గ మనోజ్, బుగ్గ రవి, పల్లెర్ల యాదగిరి, బుగ్గ శివ, కందడి సత్తిరెడ్డి, పల్లెర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జూపిటర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో....

### ముగిసిన భగవద్గీత జయంతి వేడుకలు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): హైదరాబాద్‌లోని మెహదీపట్నంలోని జి పుల్లారెడ్డి పాఠశాల ఆవరణలో జూపిటర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా జరుపబడినా భగవద్గీత జయంతి వేడుకల్లో భాగంగా జరిగిన వివిధ పోటీల్లో గెలిచినా వారికి బహుమతుల పంపిణీ మరియు భగవద్గీత సందేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జి.పుల్లారెడ్డి చారిటీస్ ట్రస్ట్ కార్యదర్శి, మెహదీపట్నం జి.పుల్లారెడ్డి హైస్కూల్ అధ్యక్షులు శ్రీ పి.సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ భగవద్గీతలోని సారాంశాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలన్నారు. భగవద్గీతలో ప్రతిరోజూ కనీసం ఒక అధ్యాయం చదవడం అవసరం గురుంచి వివరించారు. ఇతర వక్తలు డా. పాకా గోపాలకృష్ణ, శ్రీ ఎస్ నరసింహాచార్యులు



భగవద్గీత 12 మరియు 15 అధ్యాయాల గురించి ప్రసిగించారు. గౌరవ అతిథి సీబీఐటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సీవీ నరసింహులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ధర్మశాస్త్రాన్ని పాటించాలన్నారు. గీత కర్తవ్యం (ధర్మం) యొక్క ప్రాముఖ్యతను మరియు ఫలితాలతో అనుబంధం లేకుండా అత్యంత అంకితభావంతో దానిని నిర్వహించవలసిన అవసరాన్ని గురుంచి వివరించారు. ఈ సూత్రం ముఖ్యంగా విద్యార్థులు మరియు నిపుణులకు సంబంధించినది, ఫలితాల ద్వారా ఎక్కువగా వినియోగించబడకుండా వారి ప్రయత్నాలపై దృష్టి పెట్టడానికి వారికి బోధిస్తుంది. అలాంటి మనస్తత్వం పట్టుదల, దృఢత్వం మరియు మనశ్శాంతిని పెంపొందిస్తుందని చెప్పారు. జీఎన్ఐటిఎస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె రమేష్ రెడ్డి ప్రసంగిస్తూ నిస్వార్థ చర్య (కర్మ యోగా) అనే భావన వ్యక్తులను సమాజానికి సానుకూలంగా దోహదపడేలా చేస్తుందని, సేవా విలువను మరియు సామూహిక శ్రేయస్సును బలోపేతం చేస్తుంది. ఇది వ్యక్తిగత మరియు సామాజిక వృద్ధికి కీలకమైన అంశంని చెప్పారు పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, మరియు బహుమతులు అందజేశారు. జూపిటర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ గురించి చైర్మన్ ఏవీఎన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆందరిని ఆలరించాయి.

# గురుకులాల్లో విద్యార్థులకు పాఠశాలల, కళాశాలల టైమింగ్స్ మార్చాలి

### ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్

రామగుండం మండలం రిపోర్టర్–తిరుపతి, (శుభోదయం న్యూస్) : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల ప్రిన్సిపల్స్‌కు నిర్వహించే జూమ్ మీటింగ్‌ల సమయ వేళల్లో మార్పులు చేయాలని రాష్ట్ర గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణిని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ ఒక ప్రకటనలో కోరారు. ప్రిన్సిపల్స్‌కు జూమ్ మీటింగ్‌లు ఉదయం 7 గంటలకే నిర్వహించడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఉదయం కాలకృత్యాలు తీర్చుకోవడం, ప్రేయర్‌కు ఉండటం, టీచర్లకు సూచనలు చేసే సమయంలో ఈ జూమ్ మీటింగ్ ఏర్పాటుతో వారికి ఎంతగానో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమయంలో మార్పులు చేసి ఉదయం 11 గంటల నుంచి 80 నిమిషాల వరకు ఏర్పాటు చేస్తే సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4:30 వరకు ఏర్పాటు చేస్తే ఇబ్బందులు ఉండవని తెలిపారు. కానీ అర్ధరాత్రి కూడా జూమ్ మీటింగ్‌లు ఏర్పాటు చేసి ఇది కావాలి... అది కావాలి అని అడగటం కారణంగా ప్రధానోపాధ్యాయులు ఎక్కడికి వెళ్తారని ప్రశ్నించారు. ఈ జ్యూమ్ మీటింగ్‌ల కారణంగా ప్రధానోపాధ్యాయులు ఎంతో ఒత్తడికి గురవుతున్నారని అన్నారు. సాయంత్రం పాఠశాల అయిపోయిన తర్వాత జూమ్ మీటింగ్‌లు పెడితే అప్పటికే నాన్ టీచింగ్ స్టాఫ్ ఉండకపోవడంతో జోనల్ అధికారులు, జాయింట్ సెక్రటరీలు, డిసిఓలు అడిగిన సమాచారాన్ని ఇవ్వడంలో ప్రిన్సిపల్స్ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అంతేకాకుండా ఎలాంటి ఆర్డర్స్ ఇవ్వడం లేదని, ఓరల్‌గా చెప్తున్నారని, దీంతో ఏద్కెనా సమస్య వచ్చినప్పుడుప్రిన్సిపల్స్‌కే ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు.



అంతేకాకుండా అసలు జూమ్ మీటింగ్‌ల్లో ఆయా పాఠశాలల, కళాశాలలప్రిన్సిపల్స్ చెప్పిన సమస్యలకు గురుకులపై అధికారులు పరిష్కారాలు చేస్తున్నారా లేదా అనేది సందేహంగా ఉందని, ఎందుకంటే జరగనప్పుడు జూమ్ మీటింగ్‌లో పేరుతో ప్రధానోపాధ్యాయుల సమయాన్ని వృథా చేసినట్లు అవుతుందని పేరెంట్స్ భావిస్తున్నారని తెలిపారు. ఈ అంశాలని పరిగణలోకి ఇప్పటికైనా ఎస్సీ గురుకుల సెక్రెటరీ అలుగు వర్షిణి, జోనల్ అధికారులు, జాయింట్ సెక్రటరీలు పునరాలోచన చేసి జూమ్ మీటింగుల్లో సమయ వేళలు మార్చాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా గురుకుల పాఠశాలలు, కళాశాలల నిర్వహణ సమయంలో కూడా మార్పులు చేయాలని, ప్రస్తుతం కొనసాగుతున్న సమయం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ క్రమంలో విద్యార్థులు విద్యపై దృష్టి సారించలేకపోతున్నారని తెలిపారు. ప్రస్తుత శీతాకాలంలో తీవ్రమైన చలి కారణంగా హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు స్నానాలకు వేడి నీళ్లు లేని కారణంగా చలి నీళ్ల స్నానాలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని, దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఉదయాన్నే చలి నీళ్లతో స్నానం కారణంగా చలికి తట్టుకోలేకపోతున్నారని తెలిపారు. చలికాలం ముగిసే వరకు విద్యార్థులరి స్నానాలకు సరిపడా వేడి నీళ్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఆయా గురుకులాల్లో విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. అధికారుల క్షేత్ర స్థాయి సరిగ్గా జరగకపోవడంతో విద్యార్థులు సమస్యలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గురుకుల సెక్రటరీ అలుగు వర్షిని, అధికారులు క్షేత్ర స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాలను సందర్శించి ఆయా గురుకులాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్య అందించాలని, ఆయా గురుకులాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ గురుకులాల అభివృద్ధికి కృషి చేయాలని గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణిని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ కోరారు.

## ధ్వజస్తంభ పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఏపీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): సీ.యస్. పురం మండలంలోని అయ్యలూరి వారి పల్లి గ్రామంలో గురువారం రామాలయ ధ్వజస్తంభ పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏపీ రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధ్వజ స్తంభానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యాలూరి వారి పల్లి సర్పంచ్ ముత్యాల భారతి ,ముత్యాల నారాయణరెడ్డి భూమిరెడ్డి వెంకట్రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి పోరుబాట ర్యాలీని జయప్రదం చేయండి : కనిగిరి జెడ్పిటిసి మడతల



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): కనిగిరిలో శుక్రవారం 27.12.2024 జరగబోయే కరెంట్ చార్జీలపై బాదుడు మహా విద్యుత్ ధర్నాకు కనిగిరి వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ ఆదేశాల మేరకు కనిగిరి మండలం నుంచి ఎంపీపీ జడ్పిటిసి ఎంపీటీసీలు సర్పంచులు వివిధ అనుబంధాల అధ్యక్షులు కార్యకర్తలు జగనన్న అభిమానులు గ్రామాల నుండి అధిక సంఖ్యలో కనిగిరిలో జరగబోయే విద్యుత్ మహాధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి కోరారు.

## సభ్యత నమోదులో స్పీడ్ పెంచిన సోంపాలెం నాగభూషణం




తనకల్లు (శుభోదయం న్యూస్): తెలుగుదేశం పార్టీ ప్రతిష్టంగా తీసుకున్న సభ్యత్వ నమోదు ప్రమాద బీమా సభ్యత నమోదు తనకల్లు మండలంలో జోరుగా సాగుతోంది. ఈ సందర్భ%శీ% గా జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రతిష్టంగా ప్రవేశపెట్టిన ప్రమాద బీమా సభ్యత్వం నమోదును ప్రతి ఒక్కరూ చేసుకోవాలని బడుగు బలహీన వర్గాలకు చెందిన ముఖ్యంగా వెహికల్ నడిపేటోళ్లు ఫోర్ వీలర్స్ టూవీలర్స్ ఆటోలు బులోరా ఐచర్ ఆర్టిసి బస్సు తోలే డ్రైవర్లు క్లీనర్లు ప్రత్యేకంగా ఈ సభ్యత్వం చేసుకోవాలని సహజ మరణం మట్టి ఖర్చులకు పదివేల రూపాయలు యాక్సిడెంట్ అయితే రెండు లక్షల రూపాయలు ప్రమాదంలో చనిపోతే ఐదు లక్షల రూపాయలు వర్తించే విధంగా తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు చేపట్టింది అదేవిధంగా కదిరి నియోజకవర్గంలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలోకి తేవాలని మన గౌరవ శాసనసభ్యులు శ్రీ కందికుంట వెంకటప్రసాద్ అన్న గారి పేరును రాష్ట్ర ముఖ్యమంత్రి గుర్తించే విధంగా ఉండాలని మొదటి స్థానంలోకి తేవాలంటే కదిరి నియోజకవర్గం లో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రతిష్టంగా తీసుకోవాలి తనకల్లు మండలం 17 గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి బూత్ కన్వీనర్లు యూనిట్ ఇన్చార్జులు మాజీ సర్పంచులు మాజీ జడ్పీటీసీలు మాజీ ఎంపీపీలు మాజీ ఎంపీటీసీలు వార్డు నెంబర్ తో సహా ముఖ్య నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు ఈ కార్యక్రమంలోరమణారెడ్డి కదిరప్ప కృష్ణారెడ్డి నిరంజన్ రెడ్డి రామ్ రెడ్డి సుదర్శన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి జయమ్మ కుల్లయమ్మ శివమ్మ అరుణ శాంతమ్మ నిర్మలమ్మ ఆపరేటర్స్ అజయ్ కుమార్ హరి తదితరులు భారీ ఎత్తున పాల్గొన్న మహిళలు.

## తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న పీవీ సింధు దంపతులు



భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు తిరుపతిలోని తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు తిరుపతిలోని తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఇటీవలే సింధు వివాహం హైదరాబాద్‌కు చెందిన వెంకట దత్త సాయితో ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పెళ్లి తర్వాత కొత్త దపంతులు అమ్మవారి ఆశీస్సుల కోసం తిరుమతి వచ్చారు. కుటుంబ సభ్యులతో కలిసి సింధు–దత్త సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని.. పెళ్లి తర్వాత అమ్మ ఆశీస్సుల కోసం వచ్చినట్లు సింధు తెలిపారు.కాగా, పీవీ సింధు వెంకట దత్తసాయి వివాహం ఈనెల 22న ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని ఓ సరస్సులో 21 ఎకరాల్లో విస్తరించిన ఒక దీవిలో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ జంట ఒక్కటైంది. ఇక పెళ్లికి సంబంధించిన ఫొటోలను కూడా సింధు సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ కూడా జరిగింది. పెళ్లి, రిసెప్షన్‌కు సంబంధించిన

## పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు గురించి కొన్ని ఆసక్తికర విషయాలు..!



టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి హరిహరవీరమల్లు. జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి నెట్టింట కొన్ని ఆసక్తికర విషయాలు రౌండప్ చేస్తున్నాయి. పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు గురించి కొన్ని ఆసక్తికర విషయాలు..! టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి హరిహరవీరమల్లు జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి నెట్టింట కొన్ని ఆసక్తికర విషయాలు రౌండప్ చేస్తున్నాయి.తాజా టాక్ ప్రకారం మచిలీ పట్నం పోర్ట్ ఫైట్‌తో పవన్ కల్యాణ్ గ్రాండ్ ఎంట్రీ ఉండబోతుందట. అంతేకాదు క్లైమాక్స్‌లో వచ్చే రెడ్ డ్రెస్ ఫైట్‌ను 42 రోజులపాటు చిత్రీకరించినట్టు ఇన్‌సైడ్ టాక్. ఇంట్రో సాంగ్, టైగర్ ఫైట్, మహల్ యాక్షన్ పార్ట్, కుస్తీ ఫైట్ సీన్, చార్మినార్ యాక్షన్ సన్నివేశాలు, ప్రీ ఇంటర్వెల్, ఇంటర్వెల్ భారీ యాక్షన్ సీక్వెన్స్, క్లైమాక్స్ వార్ సీన్.. ఇలా మూవీ లవర్స్‌ను ఊపిరాడకుండా చేసే గూస్‌బంప్స్ తెప్పించే ఎలిమెంట్స్ ఉండబోతున్నాయన్న వార్త ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తూ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది.క్లైమాక్స్ చివరలో 8 నిమిషాలపాటు వచ్చే సీక్వెన్స్ వీఎఫ్ఎక్స్ పార్ట్ కోసం ఏకంగా రూ.15 కోట్లు ఖర్చుపెడుతున్నారని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. మరి ఇదే నిజమైతే పవన్ కల్యాణ్ అభిమానులకు పండగే అని చెప్పొచ్చు.ఈ మూవీలో బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గిస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్న ఈ మూవీ రెండు పార్టులుగా రానుంది. పార్ట్ 1ను మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్.

## ఇండ్ల విక్రయాలు తగ్గినా.. 21 శాతం పెరిగిన ధరలు..ఇవీ కారణాలు..!

గతేడాదితో పోలిస్తే ఇండ్ల విక్రయాలు నాలుగు శాతం తగ్గినా.. విక్రయించిన ఇండ్ల విలువ 16 శాతం పెరిగింది. నిర్మాణ సామగ్రి, ఇన్ పుట్ కాస్ట్ తదితరాల వృద్ధితో ఇండ్ల ధరలు 21 శాతం వృద్ధి చెందాయి. ప్రతి ఒక్కరికీ సొంతింటి కల ఉంటుంది. కరోనా మహమ్మారి తర్వాత స్పేసియస్‌గా ఉండే ఇండ్లకు ప్రాధాన్యం ఏర్పడింది. గతేడాదితో పోలిస్తే 2024లో ఇండ్ల విక్రయాల్లో మిశ్రమ ధోరణి కనిపిస్తోంది. ఇండ్ల విక్రయాలు తగ్గినా.. వాటి విలువ మాత్రం పెరిగిందని ప్రముఖ రియాల్టీ కన్సల్టెన్సీ సంస్థ అనరాక్ చైర్మన్ అనూజ్ పూరి పేర్కొన్నారు. దేశంలోని ఏడు ప్రధాన నగరాల పరిధిలో 2023తో పోలిస్తే 2024లో ఇండ్ల విక్రయాలు నాలుగు శాతం తగ్గాయి. కొత్త వెంచర్లు దాదాపు 4.6 లక్షల యూనిట్లు తగ్గుముఖం పట్టాయి. అదే సమయంలో 2023తో పోలిస్తే ఇండ్ల విలువ 16 శాతం పెరిగి రూ.5.68 లక్షల కోట్లకు చేరుకున్నదని ప్రముఖ రియాల్టీ కన్సల్టెన్సీ సంస్థ అనరాక్ తెలిపింది. ఏడు నగరాల పరిధిలో ఇండ్ల ధరలు సగటున 21 శాతం పెరిగాయి. భూమి ధరలు, కార్మికులు, భవన నిర్మాణ సామగ్రి ధరలు పెరగడం వల్లే ఇండ్ల ధరలు పెరిగాయని అనరాక్ వెల్లడించింది.ఆగ్యులేటరీ సంస్థల ఆమోదం, సార్వత్రిక ఎన్నికలు, వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో ఇండ్ల విక్రయాలతోపాటు కొత్త వెంచర్ల ప్రారంభం కూడా తగ్గుముఖం పట్టిందని అనరాక్ పేర్కొంది. ఇబ్బందుల మాటెలా ఉన్నా, ఇండ్ల ధరలు పెరిగాయని పేర్కొంది. 2023తో పోలిస్తే 2024లో ఇండ్ల విక్రయాలు 4,76,530 యూనిట్ల నుంచి 4,59,650 ఇండ్ల (స్వల్పంగా నాలుగు శాతానికి) కు పడిపోయాయి. విక్రయించిన ఇండ్ల విలువ రూపేణా 2023లో రూ.4.88 లక్షల కోట్లు ఉంటే.. ఈ ఏడాది ఇండ్ల విక్రయాల విలువ రూ.5.68 లక్షల కోట్లు.దేశ రాజధాని ఢిల్లీ–ఎన్సీఆర్ పరిధిలో ఇండ్ల విక్రయాలు ఆరు శాతం తగ్గాయి. 2023లో 65,625 యూనిట్లు విక్రయిస్తే, ఈ ఏడాది 61,900 యూనిట్లకు పరిమితం అయ్యాయి. ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ (ఎంఎంఆర్) పరిధిలో ఇండ్ల విక్రయాలు ఒక్కశాతం పెరిగి 1,53,870 యూనిట్ల నుంచి 1,55,335 యూనిట్లకు చేరుకున్నాయి. బెంగళూరులోనూ ఇండ్ల సేల్స్ రెండు శాతం పెరిగాయి. 2023లో 63,980 యూనిట్ల నుంచి 65,230 యూనిట్లకు పుంజుకున్నాయి. పుణెలో ఆరు శాతం తగ్గాయి. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పరిధిలో ఇండ్ల విక్రయాలు ఐదు శాతం పడిపోయి 86,689 నుంచి 81,090 యూనిట్లకు చేరుకున్నాయి. 2023లో 61,715 యూనిట్ల నుంచి 58,540 యూనిట్లకు పరిమితం అయ్యాయి. తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నై పరిధిలో ఏకంగా 11 శాతం సేల్స్ పడిపోయాయి. 2023లో 21,630 యూనిట్ల నుంచి 19,220 యూనిట్లకు చేరుకున్నాయి. కోల్ కతాలో 20 శాతం తగ్గి 23,030 ఇండ్ల నుంచి 18,335 ఇండ్లకు పడిపోయాయి.

## ఈవీ రంగానికి పెట్టుబడుల వరద..

## వచ్చే ఐదేళ్లలో 3.4 లక్షల కోట్లు వచ్చే అవకాశం



కొలియర్స్ ఇండియా అనే కన్సల్టింగ్ సేవల సంస్థ ఇటీవల ఓ నివేదికను వెల్లడించింది. దేశంలో ఈవీ పరిశ్రమ ప్రగతిని వివరించింది. ఆ రంగంలో పెట్టుబడులు పెరిగే అవకాశాలు ఉన్నట్టు తెలిపింది. దాని ప్రకారం వచ్చే ఆరేళ్ల అంటే 2030 నాటికి దేశంలోని ఈవీ, అనుబంధ పరిశ్రమలలో రూ.3.4 లక్షల పెట్టుబడులు రానున్నాయి. ఈ రంగంలో స్థిరమైన ప్రగతి కనిపిస్తోంది. అయినప్పటికీ ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు నెమ్మదిగానే ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం 8 శాతం రేటుతో పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈవీల విక్రయాలు పెరగడానికి మెరుగైన తయారీతో పాటు చార్జింగ్ సదుపాయాల కల్పించాలి. ధరలలో అంతరాలను తగ్గించాలి. దేశంలో 2030 నాటికి అమ్ముడయ్యే వాహనాలలో 30 శాతం ఎలక్ట్రిక్ వాహనాలు ఉండాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దానికి ప్రకారం దాదాపు 8 కోట్ల ఈవీలు అమ్ముడుకావాలి. ప్రస్తుతానికి ఈ వాటా కేవలం 8 శాతం మాత్రమే ఉంది. ఇప్పటి వరకూ విక్రయించిన ఈవీలను 50 లక్షలు



దాటలేదు. ఈ ఏడాది మాత్రం 20 లక్షలు అమ్ముడవుతాయని అంచనా. ఈ ప్రకారం ప్రభుత్వం తన లక్ష్యాన్ని చేరుకోవడానికి రానున్న ఆరేళ్లలో ఏడాదికి సగటున ఆరు రెట్లు సేల్స్ పెరగాల్సి ఉంది. అయితే ఇది కొంచెం కష్టమైన విషయమే. ఈవీ రంగంలో రాబోయే ఐదు నుంచి ఆరేళ్లలో ప్రణాళికాబద్ధమైన పెట్టుబడులు పెట్టనున్నారు. ఇవి రియల్ ఎస్టేట్ అవకాశాలను, పారిశ్రామిక, గిడ్డంగుల రంగానికి ప్రోత్సాహం అందించనుంది. భూసేకరణను వేగవంతం చేయడం, లిథియం- అయాన్ బ్యాటరీలతో సహా ఈవీ మరియు ఓఈ తయారీ యూనిట్ల ఏర్పాటును వేగవంతం చేసే అవకాశం ఉంది. సబ్సిడీలు, పన్ను రాయితీలు, దేశీయంగా ఉత్పాదన, చార్జింగ్ మౌలిక సదుపాయాలు వంటి విషయాలను ఈవీల విక్రయాలకు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వీటి ద్వారానే 2030 నాటి లక్ష్యాలన్ని చేరుకోగలిగే అవకాశం లభిస్తుంది. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ శరవేగంగా విస్తరిస్తోంది. నిత్యం అనేక కంపెనీల వాహనాల విడుదలవుతున్నాయి. అతి పెద్ద జనాభా ఉన్న మన దేశంలో అనుకున్న స్థాయిలో వీటి విక్రయాలు జరగడం లేదు. ముఖ్యంగా చార్జింగ్ స్టేషన్లు సరిపడినన్ని లేకపోవడమే దీనికి ప్రధానం కారణం. అలాగే మామూలు వాహనాలతో పోల్చితే వీటి ధరలు ఎక్కువగా ఉంటున్నాయి. అక్కడక్కడా ఈవీల నుంచి పొగలు, మంటలు రేగుతున్నట్టు వస్తున్న వార్తలు కూడా వీటి కొనుగోలు వేగంగా పెరగకపోవడానికి కారణమవుతున్నాయి.

# ఇక ఏఐ లవ్..!

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో.. లేని వ్యక్తులతో నేరుగా మాట్లాడే అవకాశం**

**ఇందుకోసమే పుట్టుకొస్తున్న ప్రత్యేక ఏఐ అప్లికేషన్లు, చాట్‌బాట్‌లు**

**ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే యాప్‌లు 100 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్‌లు**

**ఈ ఒక్క వ్యాపారంలోనే దాదాపు 67 మిలియన్ డాలర్ల ఆదాయం**

**2030 నాటికి 150 మిలియన్ డాలర్లకు చేరే అవకాశం**

**అందంగా ఉండే ఇలాంటి కృత్రిమ బంధాలతో అనర్థాలు**

ఒంటరితనం... మౌనం... వేదన... ఆలోచనలు.. ఇవి శత్రువులుగా మారి తినేస్తున్నప్పుడు... ఇక తమకు ఆత్మహత్యే శరణ్యమని తమని తాము శిక్షించుకునే స్థాయికి చేరుకుంటున్నారు వ్యక్తులు. ఒక్కరైనా ఓదార్పు అవుతారేమో, తమ బాధలను, భావాలను పంచుకుంటారేమోనని ఎదురుచూసే వారికి ఇన్నాళ్లూ నిరాశే మిగిలింది. అలాంటి వారి చుట్టూ అలుముకున్న ఆ చీకటిలో 'కృత్రిమ మేధ' ఇప్పుడు చిరు దీపంలా వెలుగుతోంది. ఒంటరి బతుకులకుతోడవుతోంది. వారి కన్నీరును తుడిచి నవ్విస్తోంది. కవ్విస్తూ కబుర్లు చెబుతోంది. చివరకు వారినే వశం చేసుకుని ఆడిస్తూ, మెల్లగా ఆలోచనలను నియంత్రిస్తూ... చివరకు వినాశనాన్ని సృష్టించేందుకు సిద్ధమవుతోంది. 'ఆర్టిఫిషియల్ గర్ల్‌ఫ్రెండ్, బాయ్ ఫ్రెండ్ సంస్కృతి పెరగడం ఆందోళన కలిగిస్తోంది. చాట్‌బాట్‌తో మానసిక సంబంధాన్ని ఏర్పరచుకునే వ్యక్తులు మునుపటికంటే ఎక్కువ ఒంటరితనంలోకి వెళ్లిపోతారు. ఏఐ వారి మనసును బంధించి, ఆలోచించే విధానాన్ని స్వాధీనపరుచుకుంటుంది. ఇది చాలా ప్రమాదకరం' - ఎరిక్ స్మిత్, గూగుల్ మాజీ సీఈవో

### ఏఐ గర్ల్‌ఫ్రెండ్.. బాయ్ ఫ్రెండ్...

ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం నయా సంస్కృతి శరవేగంగా విస్తరిస్తోంది. ఓ ఫోన్ల కంపెనీకి చెందిన సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లు, బడ్స్, ఇలా అన్నింటిలోనూ ఓ వాయిస్ అసిస్టెంట్ ఉంటుంది. అలాగే ఆండ్రాయిడ్ ఫోన్లలోనూ ఇదేరకమైన వాయిస్ వినిపిస్తుంది. దీనికే ఒకప్పుడు ఆశ్చర్యపడ్డ మనకు... ప్రస్తుతం 'ఏఐ గర్ల్‌ఫ్రెండ్ (ప్రేయసి), ఏఐ బాయ్ ఫ్రెండ్ (ప్రియుడు) వర్చువల్ హస్బెండ్, డిజిటల్ ఫ్రెండ్ కమ్యూనిటీ, హెూలోగ్రాఫిక్ కంపానియన్' అనే పేర్లతో కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా తయారైన భాగస్వామితో వ్యక్తిగత బంధం ఏర్పడుతోంది. ఈ 'ఏఐ లవర్స్' యాప్‌లు కూడా చాట్ జీపీటీ, ఇతర ఏఐ టూల్స్ మాదిరిగానే పని చేస్తాయి. కాకపోతే వీటి ఉద్దేశం వేరు.

### వ్యాపార వస్తువులా...

చాట్ జీపీటీ సమాచారం ఇవ్వడానికిఉంటే... ఏఐ లవర్




చాట్‌బాట్స్ మాత్రం మనిషికి దగ్గరై, ఒంటరితనాన్ని దూరం చేస్తాయి. వీటిని వాడాలంటే కచ్చితంగా డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. అంతర్జాతీయంగా భారతీయ కరెన్సీ ప్రకారం నెలకు రూ.800 నుంచి ఈ సేవలు అందుబాటులో ఉండగా మన దేశంలో ఇవి ఇంకా తక్కువ ధరకే లభిస్తున్నాయి. డబ్బు కట్టడం ఆగిపోతే కృత్రిమ ప్రేమికులు కూడా కనిపించరు. అలాగని వదిలేయరు. డబ్బులు కట్టేలా ప్రేరేపిస్తారు. ఇందుకోసమే ప్రత్యేక ఏఐ అప్లికేషన్లు, చాట్‌బాట్‌లు పుట్టుకొచ్చాయి. వీటిని గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఇప్పటి వరకూ 100 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ ఒక్క వ్యాపారంలోనే ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 67 మిలియన్ డాలర్ల ఆదాయం ఆయా సంస్థలకు వస్తోందంటేనే ఇది ఎంత పెద్ద వ్యాపారమో అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు ఈ వ్యాపారం 2030 నాటికి 150 మిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు.



### స్వప్నలోకంలో విహారం..

ప్రస్తుతం మార్కెట్‌లో చాలా రకాల చాట్ బాట్స్ అందుబాటులో ఉన్నాయి. వీటిలో కొన్ని తమ వినియోగదారులకు చాట్ సర్వీసెస్ అందిస్తున్నాయి. మరికొన్ని వ్యక్తులను టార్గెట్ చేస్తున్నాయి. ఈ ప్రపంచంలోనే లేని ఓ ఊహాజనిత వ్యక్తితో మాట్లాడటమే ఏఐ లవర్‌సంస్కృతి. స్వప్న సుందరిని కళ్లముందు చూడటం వంటిదన్నమాట.ప్రపంచంలోనే లేని వ్యక్తి మనకు బదులిస్తుంటారు. మన మాటలకు స్పందిస్తారు. వారి మాటలతో తెలియకుండానే మనం ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతాం. ఒంటరిగా జీవించే వ్యక్తులకు ఇవి బాగా ఉపయోగపడతాయి. వారి ఒంటరితనాన్ని దూరం చేయడంతో పాటు తమకు ఒకరు ఉన్నారనే భావన కలిగిస్తాయి.

### సహజత్వానికి భిన్నంగా..

నిజానికి ఇది వాస్తవిక జీవితానికి విరుద్ధం. ఇలాంటి చాట్ బాట్స్‌తో ప్రయోజనాల కంటే ప్రమాదాలే ఎక్కువ. మాట్లాడే క్రమంలో మన మనసును బంధించి ఆలోచించే విధానాన్ని దెబ్బతీసి తమ ఆదీనంలోకి తెచ్చుకుంటాయి. ఇవి ఒక వ్యక్తిలో అభద్రతా భావాన్ని పెంపొందిస్తాయి. తప్పు చేసినా దానిని ఒప్పు అని చెప్పి, అదే తప్పును మళ్లీ చేయించే అవకాశం ఉంది. వ్యక్తుల మధ్య దూరం పెరగడానికి కూడా కారణమవుతాయి. యుక్త వయసు పిల్లలు సైతం కృత్రిమబంధాలకు ఆకర్షితులవ్వడం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. వాస్తవిక ప్రపంచానికి దూరంగా ఆర్టిఫిషియల్ గర్ల్ ఫ్రెండ్, బాయ్ ఫ్రెండ్‌తో బతకడం అనేది సరైన పద్ధతి కాదని, ఇలాంటి విషయాలకు అలవాటు పడితే మానసిక ఒత్తిడి(డిప్రెషన్)తో పాటు మానసిక స్థితి సైతం దెబ్బతినే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# పాలనలోనూ కృత్రిమ మేధస్సు!

**21 ప్రభుత్వ విభాగాల్లో ఏఐ వినియోగానికి ఉన్న అవకాశాలపై మదింపు**

**ఐటీ శాఖ పరిధిలోని 'ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్'కు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర సర్కారు**

**అంతర్జాతీయంగా పాలన రంగంలో ఏఐ వినియోగం తీరుపై అధ్యయనం**

**ప్రభుత్వ విభాగాల అవసరాలకు సరిపోయే రీతిలో ఏఐ ఆధారిత అప్లికేషన్ల రూపకల్పన**

**పాలనలో ఏఐ వినియోగంపై ఉద్యోగులకు అవగాహన, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు**



హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ పాలన, ప్రజాసేవల్లో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐ)ను మేళవించి ప్రజలకు త్వరితగతిన, సమర్థవంగా సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. సమాచార సాంకేతిక (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) రంగంలో వేగంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవడంలో ప్రభుత్వ శాఖలు వెనుకంజలో ఉన్నాయనే విమర్శల నుంచి బయటపడేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో కృత్రిమ మేధ వినియోగానికి ఉన్న అవకాశాలపై కసరత్తు చేస్తోంది. ప్రయోగాత్మకంగా కొన్ని ప్రభుత్వ శాఖల్లో ఏఐ వినియోగంతో కూడిన అప్లికేషన్లు (యాప్‌లు) ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. ఈ బాధ్యతను ఐటీ శాఖకు అనుబంధంగా ఉన్న 'ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్'కు అప్పగించింది.

21 ప్రభుత్వ శాఖలతో వర్క్‌షాప్

సాంకేతికత వినియోగం ద్వారా పేదరిక నిర్మూలనకు అవసరమైన విధానాల రూపకల్పనలో పేరొందిన 'జేపీఏఎల్'(జమీల్ పావర్టీ యాక్షన్ లాబ్) రాష్ట్ర పాలనలో ఏఐ వినియోగం విషయంలో ప్రభుత్వంతో జట్టుకట్టింది. ఇటీవల 21 ప్రభుత్వ శాఖలకు చెందిన 'ఏఐ నోడల్ ఆఫీసర్ల'తో వర్క్‌షాప్ నిర్వహించింది. ఆయా ప్రభుత్వ విభాగాల పరిధిలోని సంక్లిష్ట అంశాలకు ఏఐ ద్వారా ఏ తరహాలో పరిష్కారాలు సాధ్యమనే కోణంలో లోతుగా మదింపు చేశారు. అంతర్జాతీయంగా పాలన, ప్రజాసేవలో ఏఐ ప్రభావం, వినియోగం, వివిధ దేశాలు, రాష్ట్రాలు ఏఐని వినియోగిస్తున్న తీరుపై ఈ వర్క్‌షాప్‌లో నోడల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించారు.

### ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా..

వివిధ ప్రభుత్వ శాఖల అవసరాలకు తగిన ఏఐ ఆధారిత యాప్‌లు, ఏ ప్రభుత్వ విభాగానికి ఏ తరహా యాప్‌లు అవసరమనే కోణంలో ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్ కసరత్తు చేస్తోంది. ఆయా ప్రభుత్వ విభాగాల్లోని ఉద్యోగులకు కూడా ఏఐ పాలనలో ఏఐ వినియోగంపై అవగాహన కల్పించి, నైపుణ్య శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ శాఖల్లో దశలవారీగా ఏఐ సాంకేతికత వినియోగాన్ని పెంచేలా ఒక రోడ్‌మ్యాప్ రూపొందించే అంశంపై జేపీఏఎల్, ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్ కలసి పనిచేస్తున్నాయి.

### ఇప్పటికే పలు యాప్‌లు అందుబాటులోకి..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఇటీవల ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ విజయోత్సవాల్లో భాగంగా రైతులు, యువత, మహిళలు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 3 ఐటీ, ఏఐ ఆధారిత అప్లికేషన్లను విడుదల చేసింది. మరో అప్లికేషన్‌ను ప్రభుత్వమే వినియోగిస్తోంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, అగ్రికల్చర్ డేటా ఎక్స్ఛేంజీ సంయుక్తంగా ఒక అప్లికేషన్ రూపొందించాయి. వేగంగా డేటా మార్పిడి, వ్యవసాయ ఆవిష్కరణలను ఈ యాప్ వేగవంతం చేస్తుంది. రైతులు రూ.లక్షలోపు రుణాలను గతంలో మాదిరిగా వారాల తరబడి కాకుండా రెండు రోజుల వ్యవధిలోనే పొందడం సాధ్యమవుతుంది. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో 'ది మిత్ర'పేరిట ఏఐ ఆధారిత యాప్‌ను రూపొందించింది. పిల్లల్లో మాదక ద్రవ్యాల వినియోగాన్ని ప్రాథమిక స్థాయిలోనే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పసిగట్టేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. మాదక ద్రవ్య రహిత వాతావరణంలో పిల్లలు పెరిగేలా ఈ యాప్ తోడ్పడుతుంది. గ్రామీణ మహిళల్లో డిజిటల్ అక్షరాస్యత పెంపు కోసం 'సన్మతి'యాప్ రూపొందించారు. ఏఐ వినియోగంపై సాధారణ పౌరుల్లో అవగాహన పెంచడంలోనూ ఈ యాప్ సాయపడుతుంది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, పథకం అమలు కోసం రూపొందించిన 'ఇందిరమ్మ యాప్'తో ప్రస్తుతం లబ్ధిదారుల పరిశీలన జరుగుతోంది. భవిష్యత్తులో ఈ యాప్ ఇందిరమ్మ ఇళ్ల పథకం అమల్లో కీలకంగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

### సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నాం

జేపీఏఎల్ సహకారంతో ప్రభుత్వ శాఖల్లో ఏఐ వినియోగంపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో అనేక ప్రతిపాదనలు అందాయి. ఏయే విభాగాల్లో ఏయే అంశాల్లో ఏఐ వినియోగం సాధ్యమవుతుందో పరిశీలిస్తున్నాం. 21 ప్రభుత్వ శాఖల నుంచి ప్రతిపాదనలు అందినా తొలిదశలో ఐదు శాఖలను ఎంపిక చేసి ఏఐ ఆధారిత అప్లికేషన్లు తయారు చేయాలని భావిస్తున్నాం. త్వరలో సంబంధిత శాఖల ముఖ్య కార్యదర్శులతో ఈ అంశంపై ప్రత్యేక సమావేశం జరుగుతుంది.

# విస్తరిస్తున్న డేటా సెంటర్లు.. భారీగా పెట్టుబడులు

### ఈ-టూవీలర్స్‌లోనూ పెద్ద కంపెనీలే..

హీరో మోటోకార్ప్, హెూండా, టీవీఎస్, బజాజ్, సుజుకీ, యమహా.. భారత ద్విచక్ర వాహన మార్కెట్లో ఈ కంపెనీలదే రాజ్యం. మారుమూల పల్లెల్లోనూ ఈ బ్రాండ్ల వాహనాలే దర్శనమిస్తాయి. సువిశాల భారతావని అంతటా ఇవి తమ నెట్‌వర్క్‌ను దశాబ్దాలుగా పెంచుకున్నాయి. విక్రయ శాలలే కాదు సర్వీసింగ్‌ను కూడా కస్టమర్లకు చేరువ చేశాయి. మాస్ మార్కెట్‌ను పూర్తిగా ఇవి చేతుల్లోకి తీసుకున్నాయంటే ఆశ్చర్యంవేయక మానదు.



హైదరాబాద్-,ఇంత బలమున్న ఈ దిగ్గజాలు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన రంగంలోనూ పాగా వేస్తాయనడంలో సందేహం లేదు. ఆలస్యంగా ఎంట్రీ ఇచ్చినప్పటికీ బజాజ్, టీవీఎస్ తమ సత్తా చాటుతున్నాయి. హీరో మోటోకార్ప్ క్రమక్రమంగా వేగం పెంచి నవంబర్‌లో టాప్-5 స్థానానికి ఎగబాకింది. పెద్ద కంపెనీలే ఈ-టూవీలర్స్‌లోనూ అడ్డా వేస్తాయని గణాంకాలు చెబుతున్నాయి. భారత ఈ-టూవీలర్స్ పరిశ్రమ ఈ ఏడాది నవంబర్ 11 నాటికే 10,00,000 యూనిట్ల మైలురాయిని దాటింది.

### మళ్లీ హమారా బజాజ్..

2024 డిసెంబర్ తొలి వారంలో అమ్ముడైన ఎలక్ట్రిక్ టూ వీలర్స్‌లో టాప్-4 కంపెనీల వాటా ఏకంగా 82 శాతం ఉందంటే భవిష్యత్ ఎలా ఉండబోతోందో అర్థం చేసుకోవచ్చు. మిగిలిన 18 శాతం వాటా కోసం దేశవ్యాప్తంగా 200లకుపైగా బ్రాండ్లు పోటీపడుతున్నాయి. భారత స్కూటర్స్ మార్కెట్లో ఒకప్పుడు రారాజులా వెలుగొందిన బజాజ్.. ఇప్పుడు ఎలక్ట్రిక్ చేతక్ రూపంలో స్కూటర్స్ విభాగంలోకి రీఎంట్రీ ఇచ్చి హమారా బజాజ్ అనిపించుకుంటోంది. డిసెంబర్ తొలివారంలో బజాజ్ 4,988 యూనిట్లతో తొలి స్థానంలో నిలిచింది. టీవీఎస్ మోటార్ కంపెనీ 3,964 యూనిట్లతో రెండవ స్థానంలో ఉంది. ప్రస్తుతం ఈ రెండు కంపెనీల మధ్యే పోటీ తీవ్రంగా ఉంది. ఓలా 3,351, ఏథర్ ఎనర్జీ 2,523 యూనిట్లతో ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఓలా అమ్మకాలు అక్టోబర్‌లో 41,775 యూనిట్ల నుంచి నవంబర్‌లో 29,191 యూనిట్లకు పడిపోయింది. దేశవ్యాప్తంగా ఈ కంపెనీ వాహనాల నాణ్యతపై ఫిర్యాదులు వెల్లువెత్తుతుండడం గమనార్హం.

### పెద్ద కంపెనీల మధ్యే పోటీ..

తదుపరితరం చేతక్‌ను డిసెంబర్ 20న ప్రవేశపెట్టేందుకు బజాజ్ రెడీ అయింది. 2019-20లో కేవలం 212 యూనిట్లు విక్రయించిన బజాజ్.. 2020-21లో 1,395 యూనిట్లు, ఆ తర్వాతి ఏడాది 8,187, 2022-23లో 36,260 యూనిట్ల అమ్మకాలు నమోదు చేసింది. ఆ తర్వాతి ఆర్థిక సంవత్సరంలో 1,15,702 యూనిట్లను సాధించింది. 2024-25 ఏప్రిల-నవంబర్‌లో 1,34,167 యూనిట్లు రోడ్డెక్కాయి. టీవీఎస్ మోటార్ కంపెనీ 2023 జనవరిలో 10,465 యూనిట్ల సేల్స్ నమోదు చేసింది. ఏడాదిలోనే ఈ సంఖ్య 47 శాతం పెరిగింది. 2024 నవంబర్‌లో ఈ కంపెనీ 26,971 యూనిట్ల అమ్మకాలను దక్కించుకుంది. ఈ నెలలోనే విదా వీ2 మోడల్‌ను ఆవిష్కరించిన హీరో మోటోకార్ప్ క్రమక్రమంగా ఈ-టూవీలర్స్‌లో పట్టు సాధిస్తోంది. ఈ కంపెనీ 2023 జనవరిలో 157 యూనిట్లు విక్రయించింది. 2024 జనవరిలో ఈ సంఖ్య 1,495కు చేరుకుంది. నవంబర్‌లో ఏకంగా 7,309 యూనిట్ల అమ్మకాలను సాధించి టాప్-5 స్థానాన్ని అందుకుంది.

### క్యూలో మరిన్ని దిగ్గజాలు..

2025 తొలి త్రైమాసికం నుంచి నేను సైతం అంటూ హెూండా మోటార్‌సైకిల్, స్కూటర్ ఇండియా రెడీ అవుతోంది. యాక్టివా-ఈ, క్యూసీ1 మోడళ్లను కంపెనీ భారత మార్కెట్లో ఇటీవలే ఆవిష్కరించింది. 2025 జనవరి 1 నుంచి బుకింగ్స్ స్వీకరిస్తారు. ఫిబ్రవరి నుంచి డెలివరీలు ప్రారంభం అవుతాయని కంపెనీ ప్రకటించింది. సంస్థకు దేశవ్యాప్తంగా 6,000 పైచిలుకు సేల్స్, సర్వీస్ టచ్‌పాయింట్స్ ఉన్నాయి. 2025లో 1,00,000 యూనిట్ల ఈ-స్కూటర్స్ తయారు చేయాలని లక్ష్యంగా చేసుకుందంటే కంపెనీకి ఉన్న ధీమా అర్థం చేసుకోవచ్చు. మరోవైపు సుజుకీ, యమహా ఎంట్రీ ఇస్తే ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన పరిశ్రమ సరికొత్త రికార్డుల దశగా దూసుకెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. యమహా ఇప్పటికే హైబ్రిడ్ టూ వీలర్స్ తయారు చేస్తోంది. సుజుకీ నియో ఎలక్ట్రిక్ టూ వీలర్ కొద్ది రోజుల్లో రంగ ప్రవేశం చేయనుంది.

## లోక్‌సభ ఎన్నికల డేటాసెట్‌ను విడుదల చేసిన ఎన్నికల సంఘం




న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల డేటా సెట్‌ను (సమాచారం ) భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) గురువారం విడుదల చేసింది. లోక్‌సభ ఎన్నికలపై 42 గణాంక నివేదికలను, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై ఒక్కోక్కటి 14 నివేదికలను వెల్లడించింది. పారదర్శకత, పరిశోధన లక్ష్యంగా 100 గణాంకాలను విడుదల చేశామని, అతిపెద్ద డేటా సెట్ విడుదల ప్రపంచంలోనే మైలురాయిగా నిలుస్తుందని తెలిపింది. పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాలు, రాష్ట్రాల వారీగా ఎన్నికల అధికారులు, పోలింగ్ స్టేషన్ల సంఖ్య, రాష్ట్రం / పార్లమెంటరీ నియోజకవర్గం వారీగా ఓటింగ్ శాతం, పార్టీల వారీగా ఓట్ల వాటా, లింగ ఆధారిత ఓటింగ్ వివరాలు, రాష్ట్రాల వారీగా మహిళా ఓటర్ల భాగస్వామ్యం, ప్రాంతీయ వైవిధ్యాలు, నియోజకవర్గాల డేటా, జాతీయ, ప్రాంతీయ / గుర్తింపు పొందని, స్వతంత్ర పార్టీల పనితీరు, గెలిచిన అభ్యర్థుల విశ్లేషణ, నియోజకవర్గం వారీగా ఫలితాలు సహా ఇతర అంశాలు ఈ డెటాసెట్ అందిస్తుందని తెలిపింది. లోక్‌సభ ఎన్నికల్లో 64.64 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కుని వినియోగించుకుని ప్రపంచ రికార్డు సృష్టించారని భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) తెలిపింది. ఎన్నికల కోసం దాఖలైన నామినేషన్ల సంఖ్య 2024లో 12,459 కాగా, 2019లో ఈ సంఖ్య 11,692గా ఉంది. అలాగే 2024లో 8,360 మంది అభ్యర్థులు పోటీపడగా 2019లో ఆ సంఖ్య 8,054గా ఉందని పేర్కొంది. పురుషులతో పోలిస్తే.. మహిళా ఓటర్ల భాగస్వామ్యం పెరిగిందని నివేదిక స్పష్టం చేసింది. పురుష ఓటర్లు 65.55 శాతం ఉండగా, మహిళా ఓటర్లు 65.78 శాతం ఉన్నారు. 2019లో 726 మంది మహిళా అభ్యర్థులు పోటీ చేయగా, 2024లో ఆ సంఖ్య 800 మందికి చేరుకుంది. డేటా ప్రకారం.. 2019 నుండి ట్రాన్స్‌జెండర్ల ఓటర్ల సంఖ్యలో 46.4 శాతం పెరుగుదల నమోదైంది. 2019లో 61,67,482 మంది విభిన్న ప్రతిభావంతులు ఓటింగ్ కోసం నమోదు చేసుకోగా, 2024లో ఆసంఖ్య 90 లక్షలుగా ఉంది. 2019లో 540 పోలింగ్ స్టేషన్‌లలో రీపోలింగ్ జరగగా, 2024లో కేవలం 40 పోలింగ్ స్టేషన్‌లలో రీపోలింగ్ జరిగింది.

## ఇండియా బ్లాక్ నుంచి కాంగ్రెస్‌ను తప్పించేందుకు ప్రయత్నిస్తోన్న ఆప్



న్యూఢిల్లీ : ఇండియా బ్లాక్ నుంచి కాంగ్రెస్ పార్టీని తప్పించేందుకు ఆప్ ప్రయత్నిస్తోందని ఆ పార్టీ వర్గాలు గురువారం వెల్లడించాయి. ఇప్పటికే ఆప్ ఆ ప్రయత్నాల్లో ఉందని, ఇండియా బ్లాక్‌లోని ఇతర పార్టీ నేతలతో ఆప్ నేతలు చర్చలు జరుపుతున్నారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. వచ్చే ఏడాది జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తరుణంలో ఆ రాష్ట్ర రాజకీయాలు ఆసక్తిగా మారాయి. ఇండియా బ్లాక్‌లో మిత్రపక్ష పార్టీలైన కాంగ్రెస్, ఆప్ పార్టీలు ఆ రాష్ట్రంలో మాత్రం విరోధులుగా మారాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోబోమని ఆప్ కరాఖండిగా తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో ఆప్ వైఖరి పట్ల కాంగ్రెస్ అసంతృప్తి వ్యక్తం చేసింది. రోజురోజుకీ ఆప్‌కి, బిజెపికి మధ్య ముదురుతున్న వివాదాల మధ్య.. కాంగ్రెస్ ఆప్‌కి మద్దతు ఇవ్వడం లేదు. పైగా కాంగ్రెస్ నేతలు ఆప్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. తాజాగా బుధవారం (డిసెంబర్ 25) అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కోశాధికారి అజరు మాకెన్ 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆప్‌తో పొత్తుపెట్టుకోవడం పెద్ద తప్పు చేసినట్లు వ్యాఖ్యానించారు. గతంలో 2013లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆప్‌కి మద్దతు ఇచ్చింది. అందుకే ఇప్పుడు ఢిల్లీకి, కాంగ్రెస్‌కి ఇలాంటి దుస్థితి ఏర్పడింది. అప్పుడు మాత్రమే కాదు.. ఇటీవల జరిగిన (2024) లోక్‌సభ ఎన్నికల్లో ఆప్‌కి మద్దతు ఇవ్వడం మరోసారి పొరపాటు చేసినట్లు ఆయన అన్నారు. గడచిన పదేళ్లలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆప్ ప్రభుత్వాలు నేరవేర్చని హామీలకు సంబంధించి 12 పాయింట్ల శ్వేతపత్రాన్ని విడుదల చేయనున్నట్లు ఆయన చెప్పారు. అజరు వ్యాఖ్యలపై ఆప్ మండిపడుతోంది. తరచూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై ఆప్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పైకి బిజెపిని విమర్శిస్తున్నా%ౌ% అంతర్గతంగా బిజెపితో కలిసి పనిచేస్తోందని ఆప్ వర్గాలు తెలిపాయి. ఢిల్లీలో నెలకొన్న రాజకీయ పరిణామాల వల్ల బిజెపిని ఢకొనేందుకు ఏర్పాటైన ఇండియా బ్లాక్ నుంచి కాంగ్రెస్‌ను తప్పించే ప్రయత్నాలను ముమ్మరం చేస్తోందని ఆప్ వర్గాలు తెలిపాయి.

## బిపిఎస్‌సి అభ్యర్థులపై లాఠీచార్జ్‌ను ఖండించిన ఆర్‌జెడి



పాట్నా : బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బిపిఎస్‌సి) అభ్యర్థులపై లాఠీచార్జ్‌కి దిగడం సరికాదని ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ గురువారం ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఈవిధంగా వ్యవహరించి ఉండకూడదని, ఈ చర్య సరికాదని అన్నారు. ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బిపిఎస్‌సి అభ్యర్థులు బుధవారం కమిషన్ కార్యాలయంపై ' ఘోరావ్' కి దిగారు. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జ్‌కి దిగారు. ప్రతిపక్ష ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా విద్యార్థుల నిరసనకు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ప్రజలంతా బీహార్ అధికారిక పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేల నివాసాల ఎదుట నిరసన తెలపాలని సూచించారు. ఇది రాజకీయం ఎలా అవుతుందని ప్రశ్నించారు. గత కొద్ది రోజులుగా విద్యార్థులు నిరసన తెలుపుతున్నారని, వారి డిమాండ్ ఒక్కటే పున: పరీక్ష నిర్వహించడమే అని అన్నారు. ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ డిసెంబర్ 18 నుండి గార్దానీబాగ్‌లోని ధర్నా స్థలంలో బిపిఎస్‌సి అభ్యర్థులు గత కొన్ని రోజులుగా నిరసన చేపడుతున్న సంగతి తెలిసిందే. స్వతంత్ర అభ్యర్థి పప్పుయాదవ్ కూడా బుధవారం నిరసనలో పాల్గొన్నారు.

## హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లపై మంచు దుప్పటి..

### రహదారుల మూసివేత



న్యూఢిల్లీ:హిమాచల్‌ప్రదేశ్, జమ్ముకాశ్మీర్, ఉత్తరాఖండ్‌లపై దట్టమైన మంచు దుప్పటి పరుచుకుంది. దట్టమైన మంచుతో పలు జాతీయ రహదారులను మూసివేసినట్లు అధికారులు ప్రకటించారు. హిమాచల్‌ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులతో పాటు సుమారు 266 రహదారులు మూసివేయబడ్డాయి. మూసివేసిన 266 రహదారుల్లో సిమ్లాలో 123, లాహౌల్‌లో 36, స్పితి, కులులో 25 ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్‌లకు అంతరాయం ఏర్పడిందని, దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపింది. హిమాచల్‌ప్రదేశ్‌లో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ విభాగం (ఐఎండి) 'ఆరెంజ్' అలర్ట్ జారీ చేసింది. దట్టమైన పొగమంచు ఉండే అవకాశం ఉందని, కొన్ని ప్రాంతాల్లో వారాంతంలో వర్షం, మంచు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో భారీ హిమపాతం కురిసింది. త్యుని-చక్రతా-ముస్సోరి జాతీయ రహదారిపై 30 కి.మీ మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. రాష్ట్రంలోని ధరణాధర్-కోటి కనసర్ రహదారిపై భారీ మంచుతో ఢిల్లీ నుండి వచ్చిన ఇద్దరు పర్యాటకులు చిక్కుకుపోయారని స్థానిక మీడియా తెలిపింది. ఉత్తర భారతదేశంలోని అనేక ప్రాంతాల్లోనూ దట్టమైన మంచు కమ్మేసింది. జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో కనిష్ట ఉష్ణోగ్రత మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది.

# హసీనా అప్పగింత సాధ్యమేనా?



బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినప్పటినుంచీ మన దేశానికి తలెత్తుతున్న దౌత్య సమస్య లకు తాజాగా మరొకటి వచ్చిచేరింది. గత ఆగస్టు నుంచీ భారత్‌లో ఆశ్రయం పొందుతున్న తమ మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని సోమవారం బంగ్లా విదేశాంగ శాఖ దౌత్య సందేశం పంపింది. హసీనా అవినీతి పాలనను వ్యతిరేకిస్తూ విద్యార్థుల నాయకత్వంలో జనాగ్రహం వెల్లువెత్తి ఆమె ఆ దేశం నుంచి నిష్క్రమించారు. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ నాయకత్వంలో తాత్కాలిక ప్రభుత్వం వచ్చినప్పటినుంచీ మైనారిటీలకూ, హసీనా హయాంలో బాధ్యతలు నిర్వర్తించిన నేతలకూ, ఉన్నతాధికారులకూ గడ్డు పరిస్థితులు ఏర్పడ్డాయి. దాడులూ, దౌర్జన్యాలూ, నిర్బంధాలూ తప్పడం లేదు. ఆఖరికి న్యాయమూర్తుల్ని సైతం వెంటాడుతున్నారు. భయోత్పాతంలో ముంచెత్తుతున్నారు. చాలామంది అజ్ఞాతంలోకి పోయారు. దీన్నంతటినీ ఆపాలనీ, మైనారిటీలకు రక్షణ కల్పించాలనీ మన దేశం ఇప్పటికే బంగ్లా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. కానీ కక్షపూరిత చర్యలు ఎక్కడా తగ్గిన దాఖలా లేదు. పైగా భారత మీడియా ఉన్నవీ లేనివీ కల్పించి తప్పుడు ప్రచారం చేస్తున్నదని అక్కడి ప్రభుత్వం ఆరోపిస్తోంది. అంతేకాదు... దానికి సమాంతరంగా అంతా బాగానే ఉన్నట్టు చూపించే ప్రయత్నం చేస్తోంది. 'న్యూయార్క్ టైమ్స్'లో వచ్చిన కథనమే ఇందుకు ఉదాహరణ. విద్యార్థి బృందాలు దేశాభివృద్ధికి, అవినీతి అంతానికి ప్రణాళికలు వేస్తున్నట్టు ఆ కథనం సారాంశం. మైనారిటీలు సురక్షితంగా ఉన్నట్టు ఆ వర్గాలతోనే చెప్పించారు. నోబెల్ శాంతి బహుమతి పొందిన యూనస్ పాలన తీరుతెన్నులు గమనిస్తే పరిస్థి తులు ఆయన నియంత్రణలో ఉన్నట్టు కనబడదు. మైనారిటీల సంగతలావుంచి అసలు ముస్లిం మహిళలకే ఇబ్బందులు తప్పడం లేదు. మత ఛాందసవాదులు రంగంలోకి దిగి బురఖా ధరించని బాలికలనూ, మహిళలనూ నడిరోడ్లపై పంచాయతీలు పెట్టి హింసిస్తున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో దర్శనమిచ్చాయి. హసీనా ఏలుబడిలో అవినీతి పెరిగిందనటంలో సందేహం లేదు. పదవి కాపాడుకొనేందుకు ఎన్నికల ప్రక్రియను ఏమార్చారన్న ఆరోపణల్లో కూడా నిజం వుంది. కానీ దానికి విరుగుడు ఈ అరాచకమా?! ప్రభుత్వాలను కూలదోసిన సందర్భాల్లో పాలకులు పరారీ కావటం, వేరేచోట ఆశ్రయం పొందటం అసాధారణమేమీ కాదు. హసీనా ఢిల్లీకి ఆదరా బాదరాగా వచ్చినా ఇక్కడినుంచి లండన్ వెళ్లాలని ప్రయత్నించారు. కానీ బ్రిటన్ ఆమె వినతిని తోసిపుచ్చింది. బంగ్లాలో హఠాత్తుగా బయ ల్దేరిన ఉద్యమానికి అమెరికా ఆశీస్సులున్నాయని ఆరోపణలొచ్చిన నేపథ్యంలో బ్రిటన్ ఆమె వినతిని తిరస్కరించటంలో వింతేమీ లేదు. కానీ ఆమెను అప్పగించాలని కోరిన వెంటనే మన ప్రభుత్వం అందుకు అంగీకరించటం సాధ్యమేనా? చట్టబద్ధ పాలన ఆనవాళ్లు లేవు సరికదా... ఎడాపెడా కక్షపూరిత విధానాలు అమలవుతున్నప్పుడు కోరిన వెంటనే ఒక మాజీ అధినేతను అప్ప గిస్తారని బంగ్లా ఎలా అనుకుంది? ఉగ్రవాదుల ఆటకట్టించేందుకు వీలుగా రెండు దేశాలూ 2013లో నేరస్తుల అప్పగింత ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. తగిన సాక్ష్యాధారాలు అందజేశాకే నేరస్తుల్ని అప్పగించాలని ఉన్న నిబంధనను కాస్తా వారెంటు జారీ అయితే చాలు అప్పగించవచ్చని సవరిస్తూ 2016లో ఆ ఒప్పందాన్ని సరళం చేశారు. కానీ తనపై పెట్టిన కేసులు న్యాయసమ్మతమైనవి కాదని, అందువల్ల అప్పగింత వినతిని తిరస్కరించాలని హసీనా మన ప్రభుత్వాన్ని కోరుకోవచ్చు. రాజ కీయ కారణాలతో అప్పగించాలని కోరితే తిరస్కరించొచ్చని ఒప్పందంలోని నిబంధనలే చెబుతున్నాయి. సంక్లిష్టమైన ఈ ప్రక్రియంతా పూర్తికావటానికి సుదీర్ఘకాలం పడుతుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో హసీనా విషయంలో అక్కడి న్యాయవ్యవస్థ నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా వ్యవహరిస్తుందన్న విశ్వాసం తమకు లేదని మన ప్రభుత్వం చెప్పే అవకాశం కూడా ఉంది. ఒకవేళ మన దేశం అందుకు సంసిద్ధత చూపినా హసీనా మన కోర్టుల్ని ఆశ్రయించి ఉపశమనం పొందుతారు. బ్రిటన్‌తో మనకు నేరస్తుల అప్పగింత ఒప్పందం ఉన్నప్పటికీ రుణాలు తీసుకుని బ్యాంకులను వేలాది కోట్ల రూపాయల మేర మోసగించి పరారైన వ్యాపారవేత్త విజయ్ మాల్యా వంటివారిని రప్పించటం అసాధ్యమవుతున్నది. మన దేశంలో ఉగ్రవాద ఘటనలకు పాల్పడి పరారీలో ఉన్న నేరగాళ్లను పట్టి అప్పగించటానికి కొన్ని యూరప్ దేశాలు నిరాకరిస్తున్నాయి. మన న్యాయవ్యవస్థ, జైళ్లు ప్రామాణికంగా లేవన్న కారణాలు చూపుతున్నాయి. అసలు తన ప్రస్థానం ఏ విధంగా కొనసాగించదల్చుకున్నదో బంగ్లాదేశ్ నిర్ధారించుకోవాలి. ఆ దేశ ఆవిర్భావానికి మూలకారణమైన 'బెంగాలీ భావన'కు తూట్లు పొడిచే ప్రయత్నం జరుగుతోంది. బంగ్లా విముక్తిని తాము గుర్తించబోమని చెప్పే ఘనులు తయారవుతున్నారు. అడుగడుగునా మత ఛాందసుల ప్రాబల్యం కొట్టొచ్చినట్టు కనబడుతోంది. మన దేశంతో సంబంధాల పునరుద్ధరణకు నిర్మాణాత్మకమైన చర్యలు తీసుకొనేందుకు బంగ్లా ఇంతవరకూ సిద్ధపడలేదు. పైగా పాకిస్తాన్‌తో అంటకాగేందుకు ఉత్సాహపడుతోంది. 53 యేళ్ల క్రితం ఒక దేశంగా ఆవిర్భవించటానికి ముందు పాక్ సైనిక పాలకులు తమను ఎంత దారుణంగా అణచేశారో ఈ తరం మరిచిపోయి ఉండొచ్చు. 30 లక్షలమందికి పైగా ప్రజల బలిదానాలతో ఏర్పడిన దేశం కళ్లముందు కుప్పకూలుతుంటే నిశ్చేష్టులై ఉండిపోవటం విషాదకరం. అత్యంత విషమ పరిస్థితుల్లో కూడా ఎంతో అప్రమత్తతతో, వివేకంతో వ్యవహరించిన శ్రీలంక పౌరులను ఆదర్శంగా తీసుకుంటేనే దేశానికి మెరుగైన భవిష్యత్తు సాధ్యమవుతుందని బంగ్లా ప్రజలు తెలుసుకోవాలి.

# ఈ మార్పు మంచికేనా?!



విద్య-సమాజం విడదీయలేనివి. అవి ఏకకాలంలో పరస్పరాశ్రితాలు, పరస్పర ప్రభావితాలు కూడా. ఒక సమాజంలో పిల్లలకు అందే విద్య ఆ సమాజ స్థాయికి ప్రతిబింబంగా ఉంటుంది. క్రమేపీ ఆ సమాజాన్ని మెరుగుపరుస్తుంది. తిరిగి ఆ ప్రభావంతో విద్య ఉచ్ఛస్థితికి వెళ్తుంటుంది. అందువల్లే సమాజ స్థితిగతుల అధ్యయనం ఆధారంగా విద్యావిధాన నిర్ణయాలుండాలంటారు. పాఠశాల విద్యలో ప్రస్తుతం అమలవుతున్న 'నో డిటెన్షన్' విధానాన్ని కేంద్రం రద్దు చేయటంపై లోతైన చర్చే సాగుతోంది. కేంద్రీయ విద్యాలయాలూ, నవోదయా విద్యాలయాలూ, సైనిక్ స్కూళ్లతోపాటు కేంద్రం నడిపే మరో 3,000 పాఠశాలల్లో తక్షణం ఈ విధానం అమల్లోకొచ్చింది. పర్యవసానంగా ఇకపై అయిదు, ఎనిమిది తరగతుల వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేనివారికి రెండు నెలల్లో పరీక్షలు నిర్వహిస్తారు. రెండోసారి కూడా ఫెయిలైతే వారు తిరిగి అవే తరగతులు చదవాలి. వాస్తవానికి ఈ విధానం రద్దు కోసం 2019లోనే విద్యాహక్కు చట్టాన్ని కేంద్రం సవరించింది. విద్య ఉమ్మడి జాబితాలో ఉన్నది కనుక రద్దు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు వదిలేసింది. అప్పట్లో 16 రాష్ట్రాలూ, 2 కేంద్రపాలిత ప్రాంతాలూ కేంద్ర విధానానికి అంగీకారం తెలిపాయి. కానీ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ వంటి కొన్ని రాష్ట్రాలు మాత్రం వ్యతిరేకించాయి. నిర్ణయం తీసుకున్న అయిదేళ్ల తర్వాత తాజాగా నోటిఫికేషన్ వెలువడింది. 'నో డిటెన్షన్' విధానంపై అనుకూల వాదనలు ఎన్ని వున్నాయో, ప్రతికూల వాదనలు కూడా అంతకు మించే ఉన్నాయి. అనుకూల వాదనలు తీసిపారేయదగ్గవి కాదు. ఈ విధానంవల్ల డ్రాపౌట్ల శాతం గణనీయంగా తగ్గిందని, ఉత్తీర్ణత సాధించలేమన్న భయాన్ని విడనాడటంవల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతున్నదని, అందరూ తమను చిన్నచూపు చూస్తారన్న ఆందోళన తగ్గిందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఒక విద్యార్థిని ఫెయిల్ చేసినంత మాత్రాన నైపుణ్యం పెరుగుతుందన్న గ్యారెంటీ ఏమీ లేదని, పైగా తనతో చదివినవారంతా పై తరగతులకు పోవటంవల్ల ఆత్మ న్యూనతకు లోనై, ఒత్తిడి పెరిగి విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉన్నదని కూడా 'నో డిటెన్షన్' సమర్థకులు చెబుతున్నారు. విద్యాహక్కు చట్టం 'నో డిటెన్షన్' విధానం పెట్టి ఊరుకోలేదు. అందులోని 29(2)(హెచ్) నిబంధన విద్యాబోధన తీరుతెన్నులనూ, పిల్లల అధ్యయన నైపుణ్యాలనూ మెరుగుపరిచేందుకు సమగ్ర, నిరంతర మూల్యాంకన(సీసీఈ) విధానం ఉండాలని సూచిస్తోంది. సంప్రదాయ పరీక్ష విధానానికి బదులుగా నిర్దేశించిన ఈ విధానం ఆచరణలో ఎలా అమలవుతున్నదో ఎవరైనా పరిశీలించారా? ఇది సక్రమంగా అమలైతే ఎప్పటికప్పుడు పిల్లల గ్రాహకశక్తిని అంచనా వేసి చదువుల్లో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవటానికి అవకాశం ఉండేది. కానీ ఉపాధ్యాయులకు అప్పజెప్పే ఇతరేతర పనులవల్ల కావొచ్చు... వారిలోని అలసత్వం వల్ల కావొచ్చు-పిల్లలపై శ్రద్ధ తగ్గిందన్నది 'నో డిటెన్షన్' విధానం రద్దు అనుకూలుర మాట. 'ఎలాగైనా' ఉత్తీర్ణులమవుతామన్న ధైర్యంతో పిల్లలు చదవటం లేదని, అలాంటివారి విషయంలో ఉపాధ్యా యులు కూడా నిర్లిప్తంగా ఉండిపోతున్నారని, ఇందువల్ల ఇతర పిల్లలపై కూడా ఆ ప్రభావంపడి మొత్తంగా విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని వారి వాదన. చాలా రాష్ట్రాల్లో పాలకులు పాఠశాల విద్యపై సమగ్ర దృష్టి సారించటం లేదు. ఈ విషయంలో కేరళ తర్వాత ఢిల్లీ చెప్పుకోదగ్గ ప్రగతి సాధించింది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఆంధ్ర ప్రదేశ్‌లో విద్యారంగ ప్రక్షాళన ఒక యజ్ఞంలాగే నడిచింది. ఒకపక్క సకల సదుపాయాలతో పాఠశాల భవనాలను తీర్చిదిద్దటంతోపాటు పిల్లల చదువులను మెరుగుపరిచేందుకు వీలుగా తరగతి గదుల్లో ఎన్నో బోధనోపకరణాలు ప్రవేశపెట్టారు. విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. విద్యాబోధనపై ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. సీబీఎస్‌ఈ, ఐబీ సిలబస్‌ల అమలుకు అంకురార్పణ చేశారు. ఈ తరహా సిలబస్‌లు ప్రవేశపెట్టిన ధీరూభాయ్ అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్ వంటివి ట్యూషన్ ఫీజు కింద రూ. 14 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకూ వసూలు చేస్తున్నాయని ఈమధ్య మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రభుత్వాలు పాఠశాల విద్యను నిరంతరం పర్యవేక్షించి తగినంతమంది టీచర్లను నియమిస్తే, సదుపాయాలు మెరుగుపరిస్తే, ప్రామాణికమైన సిలబస్‌లు ప్రవేశపెడితే పిల్లల నైపుణ్యాలు పెరుగు తాయి. ప్రైవేటు విద్యలో ఎల్‌కేజీ నుంచే పిల్లల్లో పోటీ తత్వాన్ని పెంచే అనారోగ్యకర విధానాలు అమలవుతున్నాయి. కాన్సెప్ట్ స్కూళ్లు ఈ పోటీని మరింత పెంచాయి. 'పిండికొద్దీ రొట్టె' అన్నట్టు డబ్బు పారేస్తే తమ పిల్లలు అమాంతం ఎదుగుతారన్న భ్రమల్లో తల్లిదండ్రులున్నారు. మరి సర్కారీ బడుల్లో పిల్లల్ని చదివిస్తున్న పేద తల్లిదండ్రులు ఏం కావాలి... వారి పిల్లలకు మెరుగైన విద్య ఎలా అందాలి? గోరుచుట్టుపై రోకటి పోటులా ఇప్పుడున్న 'నో డిటెన్షన్' విధానం రద్దయితే పేద పిల్లలు ఎప్పటికి మెరుగుపడాలి? ఎదిగాక ఏం చేయాలి? కేంద్రం ఏ విధానం అమలు చేయదల్చుకున్నా దానికి ముందు బావురుమంటున్న ప్రభుత్వ బడులను ఉద్ధరించాలి. అక్కడి పిల్లలకు కడుపునిండా తిండి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే బోధన ఉంటున్నాయో లేదో గమనించాలి. ఉపాధ్యాయుల నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పెంపొందించాలి. వారిని బోధనకే పరిమితం చేయాలి. 'నాణ్యత అనేది యాదృచ్ఛికంగా ఊడిపడదు. అది నిరంతరం కొనసాగే వేనవేల బౌద్ధిక చర్యల సమాహారం' అన్నారు ప్రముఖ శాస్త్రవేత్త ఐన్‌స్టీన్. పాలకులు దాన్ని గుర్తెరగాలి.

# లోక్‌సభ ఎన్నికల్లో.. సత్తా చాటిన బీజేపీ.. పత్తాలేని బీఆర్‌ఎస్




హైదరాబాద్: గ్రేటర్ పరిధిలో లోక్‌సభ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో జాతీయస్థాయిలో హేమాహేమీలైన పలువురు నేతలు ప్రచారంలో పాల్గొన్నారు. బీజేపీ కోసం ప్రధాని మోదీ, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు సైతం గ్రేటర్‌లో ప్రచార షోలు నిర్వహించారు. మహా నగర పరిధిలోని నాలుగింట మూడు స్థానాల్లో గెలిచి బీజేపీ తన హవా చాటుకుంది. హైదరాబాద్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీచేసిన మాధవీలత పాతబస్తీలో ప్రచారంతో ఫైర్‌బ్రాండ్‌గా గుర్తింపు పొందారు. ఎప్పటిలాగే హైదరాబాద్ ఎంపీగా ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ (ఐదోసారి) గెలవగా, సికింద్రాబాద్ నుంచి బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి సిట్టింగ్ సీటును నిలుపుకున్నారు. మరోమారు కేంద్రమంత్రి అయ్యారు. దేశంలోనే అత్యధిక ఓట్లున్న మల్కాజిగిరి నుంచి బీజేపీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ గెలుపొందారు. చేవెళ్ల నుంచి అభ్యర్థిగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపొందారు.

### రిక్త 'హస్తం'

రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టినప్పటికీ కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి సిట్టింగ్ స్థానాన్ని తిరిగి గెలవలేకపోయింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించిన ఆ నియోజకవర్గంలో తిరిగి కాంగ్రెస్ జెండా ఎగరలేదు. చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్‌ల నుంచి పోటీ చేసిన ఆపార్టీ అభ్యర్థులు గడ్డం రంజిత్‌రెడ్డి, సునీతా మహేందర్‌రెడ్డి, దానం నాగేందర్‌లు సైతం ఓటమి పాలయ్యారు.

### వాడిన గులాబీ..

అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలో అత్యధిక స్థానాలు గెలుచుకున్న బీఆర్‌ఎస్ ఒక్క ఎంపీ సీటును కూడా దక్కించుకోలేకపోయింది. సికింద్రాబాద్ స్థానానికి సీనియర్ ఎమ్మెల్యే పద్మారావును బరిలో దింపినా ఫలితం లేకుండా పోయింది. మల్కాజిగిరి నుంచి పోటీ చేసిన రాగిడి లక్ష్మారెడ్డి, చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ఓటమి పాలయ్యారు.

### ఎమ్మెల్యేలుగానే మిగిలారు..

కిషన్‌రెడ్డిని ఎదుర్కొనేందుకు సిట్టింగ్ ఎమ్మెల్యేలను బరిలో దింపినా బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లు సికింద్రాబాద్‌లో గెలవలేకపోయాయి. పార్టీ మారి బీఆర్‌ఎస్ నుంచి పోటీ చేసిన దానం నాగేందర్, బీఆర్‌ఎస్ నుంచి నిలబడ్డ పద్మారావులు గెలవలేకపోయారు.

### కాంగ్రెస్ ఖాతాలో కంటోన్మెంట్

కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణంతో జరిగిన ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్ నుంచి ఆమె సోదరి నివేదిత, బీజేపీ నుంచి బరిలో నిలిచిన వంశీ తిలక్ గెలవలేకపోయారు. బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన శ్రీగణేశ్ గెలిచారు.